RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :04 సంచిక :44 మంగళవారం 12 మే 2026 పేజీలు -8 వెల రూ 5-00

## నెల రోజులపాటు టీఆర్ఎస్ జెండా పండుగ: కవిత

**హైదరాబాద్, మే 11** : తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా 'జెండా పండుగ' నిర్వహించాలని పార్టీ శ్రేణులకు అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజధానితోపాటు జిల్లా కేంద్రాలు, మండల, గ్రామస్థాయి వరకు ప్రతివార్డులో జెండాలు ఎగుర వేసి, పార్టీ ప్రకటించిన పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినా నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణ మళ్లీ వంచనకు గురవుతోందని, వలస పాలన నాటి దుష్పరిణామాలను మళ్లీ ఎదుర్కొంటున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ పునర్నిర్మాణం కోసం తెలంగాణ రక్షణ సేన బాధ్యత తీసుకొని ఉద్యమిస్తుందని తెలిపారు. స్వరాష్ట్ర సాధనకు అవిశ్రాంతంగా ఉద్యమించిన మనమంతా కూడా ఇప్పుడు తెలంగాణ పునర్నిర్మాణం, సబ్బండ వర్గాల వికాసం కోసం మళ్లీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రక్షణ సేన జెండాను ప్రతి వాడకు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

రిపోర్టర్లు కావలెను
ఈ క్రింది పోస్టులకు అనుభవజ్ఞులు కావలెను
సబ్ ఎడిటర్లు - 02
బ్యూరో చీఫ్ (ఉమ్మడి వరంగల్ జిల్లా) - 01
స్టాఫ్ రిపోర్టర్లు - 06 (జనగాం, మానుకోట, ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ)
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్ - 01
యాడ్ ఆఫీసర్స్ - 02
సర్క్యులేషన్ ఆఫీసర్ - 01
అనుభవాన్ని బట్టి వేతనం ఇవ్వబడును.
ఇంకెందుకు ఆలస్యం...
9347332442, 8096677136 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

### తూర్పు తెలంగాణలో ఉష్ణోగ్రత
## 47 డిగ్రీలకు చేరే అవకాశం




**హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలో రెండు రోజులుగా కాస్త చల్లబడిన వాతావరణం మళ్లీ వేడెక్కనుంది. మంగళవారం నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని, ముఖ్యంగా ఈ నెల 18 నుంచి 22 మధ్య కాలంలో ఎండలు గరిష్ఠ స్థాయికి చేరతాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రత ఏకంగా 47 డిగ్రీల మార్కును తాకే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు చేరువగా, హైదరాబాద్ నగరంలో సైతం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. రాబోయే రోజుల్లో పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత పెరగనుందని, ఈ ప్రభావం కనీసం పది రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురవచ్చని పేర్కొంది. ఆదివారం నిజామాబాద్ జిల్లా సాలూరలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వాన అన్నదాతలను తీవ్రంగా నష్టపరిచింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న రాశులు తడిసిముద్దయ్యాయి. తడిసిన పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### తెలంగాణలో పెరగనున్న
## భూముల విలువ

**హైదరాబాద్, మే 11:** తెలంగాణ ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను మే 26 నుంచి సవరించాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ధరలు పెరగకముందే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని ప్రజలు పోటీ పడుతుండటంతో రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వం ఈ నెల 12 నుంచి 15 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పనివేళలను పొడిగించింది. ముఖ్యంగా హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లోని 15 ప్రధాన కార్యాలయాల్లో ఉదయం 9.30 నుండి సాయంత్రం 6.30 వరకు సేవలు అందుబాటులో ఉంటాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తుల మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో రిజిస్ట్రేషన్ల శాఖ ఒక్కసారిగా బిజీ అయిపోయింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత భూముల విలువలను 20 శాతం నుండి 100 శాతం వరకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నూతన ధరలు మే 26 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉండటంతో పాత ధరలకే తమ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని సామాన్యుల నుంచి బిల్డర్ల వరకు అందరూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. ఈ భారీ రద్దీని క్రమబద్ధీకరించేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు కీలక



ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ఈ నెల 12 నుంచి 15 వరకు ఎంపిక చేసిన 15 ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పనివేళలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ నాలుగు రోజుల పాటు కార్యాలయాలు ఉదయం 9.30 గంటలకే తెరుచుకుని సాయంత్రం 6.30 గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తాయి. రద్దీ ఎక్కువగా ఉన్న చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, - మిగతా5లో

### రంగంలోకి రాజ్‌నాథ్ సింగ్..
## ఇంధన భద్రతపై కీలక భేటీ



**న్యూఢిల్లీ, మే 11:** పశ్చిమాసియా పరిస్థితుల దృష్ట్యా దేశ ఇంధన భద్రత, నిత్యావసర వస్తువుల సరఫరాపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ (సోమవారం) 'అంతర్ మంత్రిత్వ శాఖల సమూహం' 5వ సమావేశాన్ని నిర్వహించి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. గ్లోబల్ సప్లై చైన్‌కు ఎదురవుతున్న ముప్పులు, దేశీయంగా వస్తువుల లభ్యతపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా మాధ్యమం 'శ' వేదికగా స్పందిస్తూ.. 'ప్రభుత్వం ప్రధాని మోదీ నాయకత్వంలో అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు, నిత్యావసరాల కొరత రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాం' అని హామీ ఇచ్చారు. గ్లోబల్ సవాళ్లను ఎదుర్కోవడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

**ప్రధాని మోదీ 'సేవ్ ఆయిల్' మంత్రం:**

హైదరాబాద్‌లో నిన్న జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఆర్థిక స్థితిగతులపై కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలు ఒత్తిడిలో ఉన్నాయని, భారత్‌కు తగినంత చమురు నిల్వలు లేని కారణంగా పెట్రోల్, డీజిల్‌ను అత్యంత జాగ్రత్తగా వాడాలని సూచించారు.

### ఎస్ఐఆర్‌ను బీజేపీ...
## ఆయుధంగా ఉపయోగిస్తోంది

**సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మే11** : రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని వ్యాఖ్యానించారు. ఈరోజు (సోమవారం) సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు.

**ప్రధాని మోదీతో అభివృద్ధి అంశాలపైనే చర్చ..**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న(ఆదివారం) హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగుతున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం - మిగతా5లో

### మోడీ మీటింగ్
## కమలంలో జోష్...

**హైదరాబాద్, మే11:** దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కాషాయం జెండాను రెపరెపలాడించాలనేది బీజేపీ ప్రధాన లక్ష్యం.. అదే వ్యూహంతోని ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారు. పొత్తులతోనైనా లేదా ఒంటరిగానైనా ఒక్కో రాష్ట్రంలో బీజేపీ జెండాను పాతుకుంటూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది వస్తోంది. ఈ సూత్రంలోనే చరిత్రను తిరగరాస్తూ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ. ఇప్పుడు ఫోకస్ తెలంగాణపై పెట్టింది. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తత్యమని ప్రధాని మోదీ పరేడ్ గ్రౌండ్ సభలో మాట్లాడడం తెలంగాణ నేతల్లో జోష్‌ను పెంచేసింది. అందుకు తగ్గట్టుగానే సభలో తెలంగాణ బీజేపీ నేతలు కూడా మాట కలిపారు. తొలత ఎంపీ డీకే ఆరుణ మాట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందన్నారు. మళ్లీ మళ్లీ ప్రజలు



సుపరిపాలన అందించడం వల్లే బీజేపీ అధికారంలోకి వస్తోందన్నారు. బీజేపీ నెక్ట్స్ టార్గెట్ తెలంగాణే అనీ.. అందుకు తగ్గట్టుగా కార్యకర్తలు పని చేయాలనీ మోదీ పిలుపునిచ్చినట్టు - మిగతా5లో

### టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు
## పూర్తి మద్దతు..

**సీఎం రేవంత్**

**హైదరాబాద్, మే 11:** జాతీయ సాంకేతి దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం తెలిపారు.

**రేవంత్ ట్వీట్..**

'ప్రగతికి దారి చూపుతూ, భవిష్యత్తు తరాలకు ప్రేరణనిస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు, ఆవిష్కర్తలందరికీ 'జాతీయ సాంకేతిక దినోత్సవం' సందర్భంగా శుభాకాంక్షలు. సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, భవిష్యత్ సవాళ్లను అధిగమించడం కోసం టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రజా



ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతునిస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని భారత టెక్నాలజీ శక్తిని ప్రపంచానికి చాటేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు' సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మోడీ ముందుచూపు... దేని కోసం

**హైదరాబాద్, మే 11:** హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో జరిగిన సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా తలెత్తిన ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, దేశ ప్రయోజనాల దృష్ట్యా కరోనా సమయంలో మనం అలవాటు చేసుకున్న పని పద్ధతులను మళ్లీ ఆచరణలోకి తీసుకురావాలని ప్రధాని కోరారు. సాధ్యమైతే చోట ఇంటి నుండే పనిచేసే విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనవసర



ప్రయాణాలను తగ్గించి, ఆన్లైన్ మీటింగ్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పద్ధతులు పాటించడం వల్ల ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యంపై భారం పడుతోందని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులను ఉపయోగించాలని కోరారు. సొంత వాహనాలు - మిగతా5లో

### రియల్ ఎస్టేట్ పేరుతో
## మోసం...

**టెలికాలర్స్ పేరుతో కోట్ల రూపాయల పర్సనల్ లోన్లు**

**ఓరుగల్లు ఇన్ఫ్రాక్చర్స్ ఎండీ మునీశ్వర్, మేనేజర్ రమేష్ ఏ వెంకట్ పై బాధితుల ఫిర్యాదు**

**కొటక్ మహీంద్రా బ్యాంకు పాత్ర పై అనుమానాలు...**

**మట్వాడ సిఐ ఎన్.కర్ణాకర్**

**వరంగల్ క్రైమ్, అక్షర సవాల్ :** రియల్ ఎస్టేట్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, టెలికాలర్స్ పేరుతో కోట్ల రూపాయల పర్సనల్ లోన్లులితీసుకుని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చిందని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మట్వాడ సిఐ ఎన్ కరుణాకర్ తెలిపారు.

**వివారాల్లోకి వెళితే**

ఓరుగల్లు ఇన్ఫ్రాక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ములుగు రోడ్, వరంగల్ సిటీ సెంటర్ లో ఎండి.ఏరుకోండ మునీశ్వర్, మేనేజర్ రమేష్ పేనుగొండ అలియాస్ వెంకట్ లపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ఉద్యోగం పేరుతో వల**

వరంగల్‌కు చెందిన బండారి నవత, వయస్సు 30, మున్నూరు కాపు ఫిర్యాదు మేరకు.. 2025 ఫిబ్రవరి నెలలో ఆమెను, మరో ఇద్దరు టెలికాలర్స్,హెచ్చు హరిణి, మూల స్వాతి లను ఓరుగల్లు



ఇన్ఫ్రాక్షర్స్‌లో నెలకు రూ.10,000 జీతం ఇస్తామని రిక్రూట్ చేసుకున్నారు. తర్వాత ఎండి మునీశ్వర్, మేనేజర్ రమేష్ లు వీరి ఐడి ప్రూఫ్స్ పై జియో భారత్ ఫోన్లు, సిమ్ కార్డ్స్ తీసుకున్నారు. కోటక్ మహేంద్ర బ్యాంక్, - మిగతా2లో

# సంపాదకీయం

## విజయ్ కంటే.. రాజేంద్ర అర్లేకరే ఫేమస్

దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా తమిళనాడు రాజకీయాలు సృష్టిస్తున్న సంచలనం మామూలుగా లేదు. ఈ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు ఏ పార్టీకి కూడా వన్ సైడ్ విక్టరీ ఇవ్వలేదు. ప్రభుత్వ వ్యతిరేకతను.. ప్రతిపక్షం పార్టీ మీద ఉన్న ఆగ్రహాన్ని ఏకకాలంలో ప్రదర్శించారు. అభిమానాన్ని కూడా చూపించారు. ఫలితంగా మూడు పార్టీలలో దేనికి కూడా గొప్పగా చెప్పుకునే మెజారిటీ రాలేదు. దీంతో ఈసారి తమిళనాడులో బంపర్ మెజారిటీ ఏ పార్టీ సాధించలేకపోయింది. కనీసం మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా కూడా రాలేకపోయింది. దీంతో పొత్తులు.. సంకీర్ణాల గురించి చర్చ నడుస్తూనే ఉంది. అయితే ఇంతవరకు తమిళనాడులో ఏర్పడిన సందిగ్ధం తీరలేదు.విజయ్ పార్టీకి అత్యధికంగా స్థానాలు వచ్చినప్పటికీ.. ఆయనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం లేదు. ఇతర పార్టీల నేతలను కూడగట్టే ప్రయత్నం చేసినప్పటికీ అది సాధ్యం కావడం లేదు. దీంతో తమిళనాడులో రకరకాల రాజకీయాలు సాగుతూ ఉన్నాయి. ఇప్పటికే డీఎంకే తమిళనాడు రాజకీయాల మీద క్లారిటీ ఇచ్చేసింది. తాము ఎవరికి సపోర్ట్ చేయమని.. ప్రజల ఓటింగ్ ద్వారా లభించిన ప్రతిపక్ష స్థానాన్ని కొనసాగిస్తామని డీఎంకే అధినేత స్టాలిన్ ప్రకటించారు. దీంతో తమిళనాడులో రాజకీయాలు మరో మలుపు తీసుకున్నాయి. ఇప్పటికే రిసార్ట్ నుంచి ఎమ్మెల్యే విజయ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బుధవారం గవర్నర్ ను కలిశారు. కాకపోతే గవర్నర్ అడిగిన ప్రశ్నలకు టీవీకే అధినేత వద్ద సమాధానాలు లేకుండా పోయాయి. దీంతో గురువారం జరగాల్సిన ప్రమాణ స్వీకారం రద్దయింది. అంతేకాదు ఇప్పట్లో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పడే అవకాశం కనిపించడం లేదు.తమిళనాడు రాజకీయాల్లో ఈ సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో ఒక వ్యక్తి విజయ్ కంటే ఎక్కువ ప్రాచుర్యం పొందారు. మీడియా కూడా ఆయన గురించి విశేషంగా కథనాలను ప్రసారం చేస్తోంది. ఆ వ్యక్తి రాజకీయాలతో సంబంధం ఉన్నవారు కాదు. పార్టీలతోనూ సంబంధం ఉన్నవారు కాదు. ఆయన మరెవరో కాదు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్. ఇటీవల విజయ్ గవర్నర్ కార్యాలయం వద్దకు వెళ్ళినప్పుడు రాజేంద్ర సాదరంగా స్వాగతం పలికారు. మెజారిటీ చూపిస్తేనే టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇస్తామని అన్నారు. దీంతో రాజేంద్ర మీద తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. కొన్ని పార్టీలు రాజేంద్ర తీరును తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నాయి. ఆయన వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని మండిపడుతున్నాయి. కమలహాసన్ నుంచి మొదలు పెడితే విశాల్ వరకు అందరు గవర్నర్ తీర్పట్ల మండిపడుతున్నారు.తమిళనాడు రాజకీయాలలో సస్పెన్స్ వీడటం లేదు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ టీవీకే పార్టీకి.. ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ అనుమతి ఇవ్వకపోవటంపై సర్వత్రా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు రాజకీయ పరిణామాలపై లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తాజా రాజకీయ పరిణామాలు, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే విజయ్‌ను గవర్నర్ అనుమతించకపోవటం అన్యాయమైన చర్యగా జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు.గవర్నర్ తీరు అప్రజాస్వామికమే కాకుండా.. రాజ్యాంగ స్ఫూర్తికి, మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వానికి శాసనసభ మద్దతు ఉందా, లేదా అనే విషయం తేల్చాల్సింది అసెంబ్లీలో కానీ.. రాజ్‌భవన్‌లో (లోక్ భవన్) కాదని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని.. విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేలా గవర్నర్‌కు సూచించాలని అన్నారు. బలనిరూపణ ద్వారా శాసనసభలో ప్రభుత్వాన్ని ఓడించేంత వరకూ.. మైనారిటీ ప్రభుత్వమైనా పాలన సాగించవచ్చని జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నో జరిగాయన్న జేపీ.. 1969లో కాంగ్రెస్ చీలిక తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఏర్పాటు, 1991 నుంచి 1996 వరకూ పీవీ నరసింహారావు పాలనను గుర్తు చేశారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత రాజకీయాలు చేసే హక్కు గవర్నర్లకు లేదని జయప్రకాష్ నారాయణ్ స్పష్టం చేశారు. తమిళనాడులో ప్రస్తుతమున్న రాజకీయ సంస్కృతిని తిరస్కరిస్తూ తమిళ ప్రజలు అసాధారణమైన తీర్పును ఇచ్చారని.. గవర్నర్ ఆ తీర్పును అగౌరవపరచడం రాజకీయాలపై ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీసి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు.. వీధి పోరాటాలకు, ప్రభుత్వాల పతనానికి ఎలా దారితీస్తాయో పొరుగు దేశాలలో చూశామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వివేకం, ముందుచూపుతో వ్యవహరించి, తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అతిపెద్ద పార్టీగా నిలిచినవారిని ఆహ్వానించమని గవర్నర్‌కు సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాజ్యాంగ విలువల పరిరక్షణకు రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని.. గవర్నర్ ఇంకా మొండిగా వ్యవహరిస్తే, అతడిని తక్షణమే తొలగించాలని సూచించారు. రాజేంద్ర 1989లో బిజెపిలో చేరారు. 2002, 2012లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2017లో స్పీకర్ గా దేశంలోనే మొట్టమొదటిసారిగా కాగిత రహిత అసెంబ్లీ ని రూపొందించారు. రాజ్యాంగ సూత్రాలను ఈయన నూటికి నూరుపాళ్ళు అమలు చేస్తారు. 2025 నుంచి కేరళ రాష్ట్రానికి గవర్నర్ గా ఉన్నారు. తమిళనాడు రాష్ట్రానికి ఇన్చార్జి గవర్నర్ గా వ్యవహరిస్తున్నారు.

## హస్తం లక్ష్యం ...
# ఆ ముగ్గురే...

**కరీంనగర్, మే 11:**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ... ఇక బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా మన్నె క్రిశాంక్..వీళ్లు ముగ్గురు సోషల్ మీడియా యాంటి సర్కార్ పోస్టులతో హోరెత్తిస్తున్నారు. దీంతో ఆ ముగ్గురు టార్గెట్‌గా అధికార కాంగ్రెస్ కూడా అన్నింటికీ రెడీ అయిపోయింది. బీఆర్ఎస్‌లోని ట్రిపుల్ కే పైనే అధికార పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టిందా? అందుకే కేసులు, అరెస్టుల దాకా వ్యవహారం వెళ్తుందా?రాజకీయ విశ్లేషణతెలంగాణలో టార్గెట్ పాలిటిక్స్ ట్రెండింగ్‌గా మారాయి. అధికార కాంగ్రెస్..ప్రతిపక్ష నేతల విమర్శలను, ఆరోపణలను తిప్పికొట్టడంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి పెరుగుతున్న రాజకీయ దాడిని హస్తం పార్టీ వ్యూహాత్మకంగా తిప్పికొట్టే ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, యువ నాయకుడు మన్నె క్రిశాంక్‌లను కంట్రోల్ చేసేందుకు అధికార పార్టీ పక్కా స్కెచ్ వేసి ముందుకు పోతోంది.ఈ మధ్య కాంగ్రెస్ సర్కార్‌పై పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాల్లో కేటీఆర్



అటాకింగ్ డోస్ పెంచారు. ఇష్యూ ఏదైనా..సబ్జెక్ట్ మరేదైనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తుతున్నారు కేటీఆర్. వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో రేవంత్‌పై, అధికార పార్టీపై కాస్త గట్టిగానే అటాక్ చేశారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అట్టర్ ఫ్లాప్ అంటూ ప్రజాక్షేత్రంలో పవర్ ఫుల్ వాయిస్ వినిపించారు. సభలు, సమావేశాలతో ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయిన బీఆర్ఎస్..ఇప్పటి నుంచి ఇక పూర్తిస్థాయిలో జనంలో ఉండేలా రూట్ మ్యాప్ రెడీ చేసుకుని గ్రౌండ్‌లోకి దిగుతోంది. ఇందులో భాగంగా ఆరు గ్యారంటీలు అటకెక్కాయంటూ..కాంగ్రెస్ సభలు పెట్టిన చోటే కౌంటర్ మీటింగ్స్ పెడుతూ కేటీఆర్ విమర్శల దాడిని పెంచుతూ వస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలు మంత్రులపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి కేటీఆర్ కొరకరాని కొయ్యగా మారడంతో..వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలతో తమ నేత క్యారెక్టర్‌ను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని అంటోంది బీఆర్ఎస్. ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ విచారణ వంటివి కేటీఆర్ ను కార్నర్ చేసే కుట్రలో భాగమేనంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు.ఇక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..అధికార కాంగ్రెస్‌పై అటాకింగ్‌కు ఏ మాత్రం వెనకాడట్లేదు. అసెంబ్లీ లోపల, బయట రేవంత్ సర్కార్‌పై దూకుడుగా విమర్శలు చేస్తున్నారు. స్థానిక సమస్యల నుంచి రాష్ట్ర రాజకీయాల వరకు - మిగతా5లో

# తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నునావత్ రాధా నియామకం

## 35 ఏళ్ల కాంగ్రెస్ సేవకు గుర్తింపు : గ్రామీణ మహిళలకు ఆశాదీపం

**మానుకోట ప్రతినిధి,అక్షర సవాల్ :**మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, పొనుగోడు గ్రామానికి చెందిన నునావత్ రాధా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులయ్యారు. ప్రభుత్వం జీవో ఆర్టీ నెం. 637, తేదీ: 11.05.2026 ప్రకారం రాష్ట్ర మహిళా కమిషన్‌కు చైర్ ప ర్సన్‌తో పాటు మొత్తం ఏడుగురు సభ్యులను నియమించింది. ఈ జాబితాలో నునావత్ రాధా కూడా ఉండటంతో ఆమె స్వగ్రామంలో, జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గ్రామీణ నేపథ్యం నుంచి ఉన్నత పదవి వరకు సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన నునావత్ రాధా, ప్రస్తుతం మహిళా కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ



పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మహిళా చైతన్య కార్యక్రమాలు, స్థానిక సమస్యల పరిష్కారం, పార్టీ సంస్థాగత నిర్మాణంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

**"పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయను"**

తన నియామకంపై స్పందిస్తూ నునావత్ రాధా భావోద్వేగంగా మాట్లాడారు. "గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషి చేశాను. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతను అప్పగించినా నిబద్ధతతో, నిజాయితీగా పనిచేశాను. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు అని ఆమె తెలిపారు.

**మహిళల సమస్యలపై పోరాటం చేస్తా**

మహిళా కమిషన్ సభ్యురాలిగా తన ప్రాధాన్యతలను ఆమె వివరించారు. "గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న కుటుంబ సమస్యలు, దౌర్జన్యాలు, ఆర్థిక అసమానతలపై ప్రత్యేక దృష్టి పెడతాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా కృషి చేస్తాను. మహిళా కమిషన్‌ను ప్రజలకు అందుబాటులో ఉండే వేదికగా మారుస్తాను" అని నునావత్ రాధా స్పష్టం చేశారు.


**స్థానికంగా హర్షం**

నునావత్ రాధా నియామకం పట్ల పొనుగోడు గ్రామస్తులు, గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. గ్రామీణ మహిళకు రాష్ట్రస్థాయి పదవి దక్కడం మహిళలందరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె సేవలు మహిళా కమిషన్‌కు ఉపయోగపడతాయని స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు. ఈ నియామకంతో మహబూబాబాద్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి మహిళా కమిషన్‌లో ప్రాతినిధ్యం లభించడంతో, జిల్లా మహిళా సంఘాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# ఎల్‌కేజీ చిన్నారిపై లైంగిక వేధింపులు

## నిందితుడిపై పోక్సో కేసు నమోదు: సీఐ కర్ణాకర్

**వరంగల్ క్రైమ్, అక్షర సవాల్ :** ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో నిందితుడు కుమ్మరి రాజేందర్‌పై కేసు నమోదు చేసి నట్లు మట్వా డ సి ఐ ఎన్. కర్ణాకర్ తెలిపారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు ప్రకారం, మే 10, 2026 మధ్యాహ్నం 2 గంటల సమయంలో చిన్నారి ఆడుకోవడానికి పొరుగున ఉన్న రాజేందర్ ఇంటికి వెళ్లింది. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత చిన్నారి తనకు నొప్పిగా ఉందని తల్లికి చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని చిన్నారి తెలిపింది. ఈ విషయంపై బాధితురాలి కుటుంబ సభ్యులు మే 10 సాయంత్రం నిందితుడిని నిలదీయగా, అతను సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోయాడు. మే 11 సాయంత్రం నిందితుడిని పట్టుకుని బాధితురాలి ఇంటికి తీసుకురాగా, అక్కడ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో నిందితుడికి స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడి భార్య శ్రీలత కూడా బాధితురాలి కుటుంబాన్ని దూషించి నిందితుడికి మద్దతుగా నిలిచింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 64(1), 65(2), 296(ఎ) మరియు పోక్సో చట్టం



సెక్షన్ 5(ఎ) తీ/ష 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు .

# రియల్ ఎస్టేట్ పేరుతో మోసం...

- మొదటి పేజీ తరువాయి

నయీంనగర్ బ్రాంచ్ వారిని ఆఫీస్‌కు పిలిపించి, వీరి పేర్ల మీద అకౌంట్లు ఓపెన్ చేయించారు. మొబైల్ ఫోన్లు, బ్యాంక్ అకౌంట్స్, చెక్ బుక్స్, ఎటిఎం , డెబిట్ కార్డ్స్ అన్నీ తమ వద్దే ఉంచుకున్నారు.

**పర్సనల్ లోన్లు, నకిలీ ఉద్యోగాలు**

"మీ పేరు మీద పర్సనల్ లోన్ తీసుకుంటాం. ఆరు నెలలు అమికో టెక్నాలజీస్, లీసో టెక్నాలజీస్, అల్టివీవ్స్ టెక్నాలజీ వంటి ఐటీ కంపెనీల్లో మీరు ఉద్యోగం చేస్తున్నట్లు చూపించి, నెలకు రూ.50,000 జీతం మీ అకౌంట్లో వేసి, మేమే ఈ ఎం ఐ చెల్లిస్తాం" అని నమ్మించారు. నమ్మని వారికి ధర్మసాగర్ డంపింగ్ యార్డ్ దగ్గర వెంచర్ ప్లాట్లు చూపించి, రిజిస్ట్రేషన్ చేస్తామని నమ్మకం కల్పించారు. ఆరు నెలల వరకు ఈ ఎం ఐ లు వారే చెల్లించారు. తర్వాత అమికో టెక్నాలజీస్, హైదరాబాద్ హైటెక్ సిటీ, పంజగుట్ట చిరునామాలతో ఉన్న కంపెనీల పేరుతో మొబైల్ యాప్స్ ద్వారా లోన్లు తీసుకున్నారు.

**కోట్ల రూపాయల మోసం**

ఈ విధంగా బండారి నవత పేరు మీద రూ.10 లక్షలు, ఆమె భర్త రమేష్ పేరు మీద రూ.10 లక్షలు, ఇతర ఉద్యోగులు, వారి బంధువుల పేర్ల మీద కలిపి మొత్తం కోట్ల రూపాయల లోన్లు తీసుకున్నారని బాధితులు ఆరోపించారు. హెచ్చు హరిణి - రూ.3 లక్షలు, కోట నరేష్ - రూ.2.5 లక్షలు, బోడ రంజిత్ - రూ.5 లక్షలు, మూల స్వాతి - రూ.2 లక్షలు ఇలా పలువురి పేర్ల మీద లోన్లు తీసుకుని, డెబిట్ కార్డుల ద్వారా నగదు విత్‌డ్రా చేశారు.

**ఫిబ్రవరి 2026 నుంచి ఈ ఎం ఐ లు ఆగిపోయాయి**

2026 ఫిబ్రవరి వరకు జువీ×లు చెల్లించిన ఎండీ మునీశ్వర్, రమేష్ లు మార్చి నుంచి ఆపేశారు. రికవరీ ఏజెంట్లు ఫోన్ చేయడంతో బాధితులు వారిని ప్రశ్నించారు. ఏప్రిల్ 5, 2026 వరకు లోన్ క్లోజ్ చేస్తామని బాండ్ పేపర్ పై సంతకాల చేస్తామని చెప్పి తప్పించుకున్నారు. తర్వాత ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి, సిటీ సెంటర్ ఆఫీస్, హన్మకొండలోని ఇళ్లు ఖాళీ చేశారు.

**సెల్ఫీ వీడియోతో ఒప్పుకోలు**

ఏప్రిల్ 29, 2026న వీణ మునీశ్వర్ స్వగ్రామం నల్లబెల్లి మండలం లెంకపల్లిలిలోని తల్లిదండ్రులను బాధితులు కలిశారు. అక్కడ మునీశ్వర్ తన తండ్రికి రమేష్ వెంకట్ సెల్ఫీ వీడియో పంపారు. "ఉద్యోగుల పేరు మీద లోన్ తీసుకున్నాను. పెట్టుబడి రాకపోవడం తో ఈ ఎం ఐ లు కట్టలేకపోయాను. మే నెలాఖరుకు అన్ని లోన్లు క్లోజ్ చేస్తాను అని వెంకట్ వీడియోలో చెప్పారు.

**మోసగాళ్లపై చర్యలు కోరుతున్న బాధితులు**

మొత్తం మోసానికి పాల్పడిన వీణ మునీశ్వర్, రమేష్ ఏ వెంకట్ సహకరించిన బ్యాంక్ సిబ్బందిపై చర్యలు తీసుకొని తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో కోటక్ మహేంద్ర బ్యాంక్, నయీంనగర్ బ్రాంచ్ పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఆత్మకూర్‌లో ఆధ్యాత్మిక సందడి

## భక్తిశ్రద్ధల మధ్య రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు..వేలాదిగా తరలివచ్చిన భక్తులు





**ఆత్మకూరు, మే 11 అక్షర సవాల్:** ఆత్మకూర్ మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి, జమదగ్ని మహర్షి, సురమాంబ, వనమైసమ్మ, పోతరాజు విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఉదయం నుంచే గౌడ కులస్తులు ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛమైన నీటి బిందెలు, పంచామృతాలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, పూలు, అగర్బత్తులు, మంగళహారతులతో భారీగా తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, మేళతాళాలు, సంప్రదాయ నృత్యాల నడుమ మహిళలు, యువకులు, పెద్దలు భక్తి పారవశ్యంలో ఊరేగింపుగా ప్రధాన కూడలికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు ఏరుకొండ రమేష్ ఆధ్వర్యంలో పండితుల బృందం వేదమంత్రోచ్చారణల మధ్య దేవతా విగ్రహాలకు ప్రత్యేక స్వాగత పూజలు నిర్వహించింది. అనంతరం భక్తుల జైజైధ్వానాల నడుమ భారీ ఊరేగింపుగా దేవాలయానికి తీసుకెళ్లిన విగ్రహాలకు పంచామృతాభిషేకం, సప్తనదీజలాలతో మహాభిషేకం, నీటి బిందెలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి గీతాలు, మంగళ వాయిద్యాలతో మారుమోగింది. మహోత్సవాల్లో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పొగాకుల కొమురయ్య, పొగాకుల రమేష్, గుర్రం ప్రభాకర్, ఏరుకొండ పైడి, వల్లాల రాజు, బూర మహేందర్, భయగాని రమేష్, విగ్రహ దాత బైగాని రాజేష్, గౌని తిరుపతి, గౌని శ్రీకాంత్, గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బరాత్‌లో బాణాసంచా వివాదం.. యువకుడిపై దాడి

## పెళ్లికొడుకు సహా పలువురిపై గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**గీసుగొండ, మే 11 అక్షర సవాల్:** పెండ్లి బరాత్‌లో బాణాసంచా కాల్చొద్దని చెప్పిన యువకుడిపై దాడి జరిగిన ఘటన గీసుగొండ మండలంలో కలకలం రేపింది. ఈ ఘటనపై పెళ్లికొడుకు సహా పలువురిపై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగిలిచర్ల గ్రామానికి చెందిన పోలేపాక శివ తన వరుసకు అత్త అయిన నర్మెట నవ్య వివాహానికి హాజరయ్యాడు. ఈ నెల 9న జరిగిన పెళ్లి వేడుకల్లో భాగంగా సాయంత్రం బరాత్ నిర్వహించారు. ఈ సమయంలో పెళ్లికొడుకు కకొల సురేష్ (హైదరాబాద్) స్నేహితులు బాణాసంచా కాలుస్తూ హంగామా చేశారు. అక్కడే విద్యుత్ వైర్లు ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని భావించిన శివ బాణాసంచా కాల్చవద్దని వారిని కోరాడు. దీంతో ఆగ్రహానికి గురైన పెళ్లికొడుకు సురేష్, అతని స్నేహితులు, మరికొందరు కలిసి బరాత్ ముగిసిన అనంతరం శివపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నానా బూతులు తిడుతూ విచక్షణారహితంగా కొట్టడంతో శివ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. అనంతరం చికిత్స పొందిన శివ ఆదివారం గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# విధి నిర్వహణలోనే గుండెపోటు - నర్సంపేట డీఏవో శ్రీనివాస్ మృతి

## ఆర్డీవో కార్యాలయంలో విషాదఛాయలు



**నర్సంపేట, మే 11 అక్షర సవాల్:** నర్సంపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డీఏవో)గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ విధి నిర్వహణలోనే గుండెపోటుకు గురై కన్నుమూశారు. ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ ఘటన రెవెన్యూ శాఖ సిబ్బందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. సహోద్యోగుల వివరాల ప్రకారం, శ్రీనివాస్ సోమవారం ఉదయం యథావిధిగా కార్యాలయానికి హాజరై పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుర్చీలోనే కుప్పకూలిపోయారు. వెంటనే స్పందించిన సిబ్బంది ఆయనను హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనతో ఆర్డీవో కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్రరెడ్డి, రెవెన్యూ సిబ్బంది సమ్మక్క తదితరులు శ్రీనివాస్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి పట్ల నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని సహచరులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ ఆకస్మిక మరణం నర్సంపేట రెవెన్యూ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

# "మంత్రి కొడుకు అయితే చట్టం వర్తించదా?"

## బండి సంజయ్ బర్తరఫ్ డిమాండ్‌తో వరంగల్‌లో బీఆర్ఎస్వీ ఆగ్రహ జ్వాలలు




**హన్మకొండ, మే 11 అక్షర సవాల్:** వరంగల్ నగరంలో రాజకీయంగా తీవ్ర కలకలం రేపిన ఘటనపై బీఆర్ఎస్వీ నేతలు భగ్గుమన్నారు. కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు వరంగల్ కమిషనరేట్‌ను ముట్టడించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై ఘాటు విమర్శలు గుప్పించారు. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. "సామాన్యుడి కొడుకు అయితే వెంటనే అరెస్ట్ చేస్తారు.. మంత్రి కొడుకు అయితే కేసును పక్కదారి పట్టిస్తారా?" అంటూ ప్రభుత్వాలపై మండిపడ్డారు. మైనర్ బాలికపై జరిగిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సాయి భగీరథ్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని వేధించిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం.. సామాన్యులకు మరో న్యాయమా?" అంటూ విద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని, బాధిత మైనర్ బాలికకు పూర్తి న్యాయం చేసి కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో కంజర్ల మనోజ్ కుమార్, జెట్టి రాజేందర్, కలకోట్ల సుమన్, రావుల కొలన నరేందర్, పబ్బోజు శ్రీకాంత్ చారి, సందీప్ యాదవ్, చిర్ర మహేష్ గౌడ్, చిర్ర ప్రకాష్ గౌడ్, స్నేహిత్, వినీల్ రావు, ఇస్మాయిల్, భార్గవ్, ఆదిత్య, అభినవ్, జగ్గు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# సమసమాజ స్వప్నానికి కట్టయ్య జీవితం అంకితం

## కట్టయ్య ఆశయాల కొనసాగింపే నిజమైన నివాళి-చుంచు రాజేందర్



**వరంగల్, మే 11 అక్షర సవాల్:** బహుజన యువత బుద్ధుని మార్గంలో పయనించి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని, కుల రహిత సమాజం, దోపిడి-పీడనలేని వ్యవస్థ ఏర్పాటే ఉపాసకుడు బొమ్మల్ల కట్టయ్య అంతిమ లక్ష్యమని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లోని అంబేద్కర్ భవనం వద్ద భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడు బొమ్మల్ల కట్టయ్య 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, కట్టయ్య జీవితాంతం బుద్ధుని ఆలోచనలు, బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తూ నీలి సైనికుడిలా పనిచేశారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళితులు, గిరిజనులపై జరిగిన దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా న్యాయ పోరాట కమిటీ ఏర్పాటు చేసి బాధితులకు అండగా నిలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా అంబేద్కర్ మార్గంలో ప్రజలను చైతన్యపరిచి రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కట్టయ్య మరణం బహుజన సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంకేశ్వరపు రాంచందర్ రావ్, బొమ్మల్ల అంబేద్కర్, పాల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**హన్మకొండ, మే 11 అక్షర సవాల్ :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రానున్న 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారావుపేట వంటి నియోజకవర్గాలు ఇప్పటికే 80 శాతానికి పైగా మ్యాపింగ్ పూర్తి చేశాయని తెలిపారు. ఒడిశా రాష్ట్రం 90 శాతం, కర్ణాటక 81 శాతం, మహారాష్ట్ర 68 శాతం మ్యాపింగ్ పూర్తి చేశాయని, తెలంగాణ ఇంకా పురోగతిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి నియమిస్తున్నామని, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హనుమకొండ పశ్చిమ నియోజకవర్గంలో 56 శాతం, పరకాల నియోజకవర్గంలో 80 శాతానికి పైగా ఎలక్టోరల్ మ్యాపింగ్ పూర్తయ్యిందని తెలిపారు. తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, డబుల్ మరియు డెత్ షిఫ్ట్‌లను పరిశీలిస్తూ రానున్న పక్షం రోజుల్లో పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కె. శ్రీనివాస్, ఆర్డీవోలు రమేష్ రాథోడ్, నారాయణ, తహసీల్దార్లు విజయలక్ష్మి, రవీందర్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ జగత్ సింగ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పిపోయిన చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు చేర్చిన మడికొండ పోలీసులు

## కానిస్టేబుళ్లు సంపత్, భాస్కర్ అప్రమత్తతకు ప్రశంసలు

## పోలీసులకు చిన్నారి తల్లిదండ్రుల కృతజ్ఞతలు



**మడికొండ, మే 11 అక్షర సవాల్:** వేసవి సెలవుల్లో మేనత్త ఇంటికి వచ్చి ఆడుకుంటూ తప్పిపోయిన ఆరేళ్ల చిన్నారిని మడికొండ పోలీసులు గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన ప్రశంసలు అందుకుంటోంది. ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మాచర్ల సాంబరాజు కుమార్తె మాచర్ల శ్రీవల్లి (6) వేసవి సెలవుల సందర్భంగా కాజీపేట డీజిల్ కాలనీలోని మేనత్త ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో ఆడుకుంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లి దారి తప్పి మడికొండ ప్రాంతానికి చేరుకుంది. చిన్నారిని గమనించిన మడికొండ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి ఆమె వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులను గుర్తించారు. అనంతరం చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారిని గుర్తించి కుటుంబ సభ్యులకు చేర్చడంలో చొరవ చూపిన పోలీస్ కానిస్టేబుళ్లు సంపత్, భాస్కర్‌లను సీఐ, ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది అభినందించారు. తమ కుమార్తెను క్షేమంగా అప్పగించిన పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# జీవో 17 రద్దు చేయాలంటూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్ల హక్కులు కాపాడాలని దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్



**హనుమకొండ, మే 11 అక్షర సవాల్:** జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. ఈ కార్యక్రమానికి మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మద్దతుగా హాజరై ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ మంద శ్యామ్ నాయకత్వంలో జరిగిన ఈ నిరసనలో పలువురు కాంట్రాక్టర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్లకు సముచిత ప్రాధాన్యత కల్పించబడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెద్ద కాంట్రాక్టర్లకే అవకాశాలు కల్పిస్తూ, చేవెళ్ల--కామారెడ్డి డిక్లరేషన్ హామీలను విస్మరించిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు పదివేల మంది కాంట్రాక్టర్లకు ఉపాధి అవకాశాలు లభించాయని, ఇప్పుడు మాత్రం చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. జీవో నెంబర్ 17 అమలుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్లకు పనుల అవకాశాలు తగ్గిపోతున్నాయని, దీనివల్ల వేలాది కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జీవోను రద్దు చేసి సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# బండి భగీరథ్ ఇరుక్కున్నాడా..? ఇరికించారా...?



**హైదరాబాద్, మే 11:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ చుట్టూ వివాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. బండి సంజయ్ కుమారుడు ఒక బాలిక మీద లైంగికంగా దాడి చేశాడని ఇప్పటికే కేసులు నమోదు అయ్యాయి. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఇప్పటికే కేసు నమోదు అయింది. ఫోక్సో చట్టం కింద ఈ కేసు నమోదు కావడంతో రాజకీయంగా కలకలం చెలరేగుతుంది.దీనిపై ఇప్పటికే కేంద్రమంత్రి కుమారుడు స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలు మొత్తం నిజం కావని.. అవన్నీ బెదిరించడానికి చేస్తున్నవని ఆయన స్పష్టత ఇచ్చారు. ఇది కోట్ల కోసం తనను ఈ స్థాయిలో ఇబ్బంది పడుతున్నారని ఆయన కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగరంలోని కొంపల్లి ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం ఐదు కోట్ల కోసం తనను ఈ స్థాయిలో ఇబ్బంది పెడుతోందని అతడు ఆ ఫిర్యాదులో స్పష్టం చేశాడు. ఆ అమ్మాయి తనకు స్నేహితుల ద్వారా పరిచయమైందని.. పార్టీలతోపాటు ఆలయాలకు కూడా ఆమెతో కలిసి వెళ్లినట్టు బండి సంజయ్ కుమారుడు స్పష్టం చేశారు. ఆమెను పెళ్లి చేసుకోవాలని లేకపోతే ఐదు కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని మంత్రి కుమారుడు చెబుతున్నారు. ఇప్పటికే ఆమెకు 50,000 ఇచ్చానని.. తనను డబ్బుల కోసం ఇంకా ఇబ్బంది పెడుతున్నారని.. తనను కాపాడాలని కేంద్ర మంత్రి కుమారుడు ఇప్పటికే చెప్పారు.కేంద్ర మంత్రి కుమారుడి మీద ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో అతడు మహీంద్రా యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు ఒక వ్యక్తిపై దాడి చేశాడని.. కేంద్ర మంత్రి కుమారుడు వల్ల అతడు తీవ్రంగా గాయపడ్డాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ ఘటన జరిగినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉంది. నాడు గులాబీ పెద్దలు ఈ కేసును తీవ్రంగా పరిగణించారు. అంతే కాదు కేంద్ర మంత్రి కుమారుడి మీద నాడు అధికార పార్టీకి కరపత్రంగా ఉన్న పత్రికలో ఇష్టానుసారంగా కథనాలు ప్రసారమయ్యాయి. తర్వాత ఈ కేసు సంగతి ఏమైందో తెలియదు.ఇప్పుడు కేంద్రమంత్రి కుమారుడ మీద మరో ఆరోపణలు రావడం.. ప్రధానమంత్రి తెలంగాణకు వస్తున్న సమయంలో ఈ ఘటన వెలుగులోకి రావడంతో రాజకీయంగా బండి సంజయ్ తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఈ ఘటనలో బండి సంజయ్ కుమారుడు తప్పు చేశాడా? లేదా? అనే విషయాలను పక్కన పెడితే.. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ కచ్చితంగా ఈ కేసును తీవ్రంగా తీసుకోవాలి. సోషల్ మీడియాలో పోస్ట్ చేసినంత మాత్రాన ప్రజల్లో నిర్దోషులు కాలేరు. సోషల్ మీడియా జస్టిస్ పాత్ర పోషించలేదు. అలాంటప్పుడు బండి సంజయ్ కచ్చితంగా తన కుమారుడి విషయంలో నిజాయితీని నిరూపించుకోవాలి.ఇప్పటికే గులాబీ పార్టీ కౌంటర్ మొదలుపెట్టింది. తన పార్టీ అధినేత కుమారుడు కేటీఆర్ మీద పదేపదే బండి సంజయ్ ఆరోపణలు చేసేవారని.. ఇప్పుడు ఆ బాధ అర్థం అవుతుందా అంటూ ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. బండి సంజయ్ కుమారుడి మీద కచ్చితంగా విచారణ జరగాలని.. అప్పుడే నిజాలు బయటికి వస్తాయని గులాబీ నేతలు అంటున్నారు.

# సోషల్ మీడియా ట్రెంగింగ్ లో కీర్తన...



**చెన్నై, మే 11:**తమిళనాడులో గత కొన్ని రోజుల రాజకీయ హైడ్రామాకు తెరతీస్తూ.. ఇవాళ టీవీకే నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేయగా.. ఆయనతోపాటు మరో 9 మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇక ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తరఫున గెలిచిన అత్యంత యువతిగా 29 ఏళ్ల కీర్తన సంజయ్ విజయం సాధించారు. ఇప్పుడు ఆమె తాజాగా విజయ్ మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. దీంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపైనే పడింది.విరుదునగర్ జిల్లాలోని శివకాశి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే తరఫున పోటీ చేసిన కీర్తన సంజయ్.. గెలుపొంది తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఎమ్మెల్యేగా నిలిచారు. ఇక తాజాగా మీడియాతో మాట్లాడిన కీర్తన.. తాను రాజకీయాల్లో ఉండాలని ఎప్పుడూ ఊహించుకున్నానని.. అందుకే రాజకీయ వ్యూహకర్తగా తన వృత్తిని ఎంచుకున్నానని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తాను చాలా మంది రాజకీయ నాయకులతో కలిసి పనిచేశానని.. వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అధికార యంత్రాంగం ఎలా నడుస్తుందో అర్థం చేసుకున్నానని ఆమె చెప్పారు.1996లో విరుదునగర్‌లో పుట్టిన కీర్తన.. రాజకీయ సలహాదారుగా తన వృత్తిని ప్రారంభించారు. గవర్నమెంట్ తమిళ్ మీడియం స్కూల్లో చదువుకున్న కీర్తన.. మదురై కామరాజ్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న కాలేజీ నుంచి బీఎస్సీ మ్యాథ్స్ పూర్తి చేశారు. ఆ తర్వాత 2019లో పుదుచ్చేరి యూనివర్సిటీ నుంచి ఎంఎస్సీ స్టాటిస్టిక్స్ పూర్తి చేశారు.ఇక కీర్తన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందు.. షోటైమ్ కన్సల్టింగ్, ఐప్యాక్ వంటి రాజకీయ వ్యూహాలు రచించే సంస్థల్లో పనిచేశారు. రాజకీయ సలహాదారుగా, డిజిటల్ ప్రచార వ్యూహకర్తగా పనిచేశారు. ఇక 2024లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ తరఫున.. 2026లో పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తరఫున.. 2021 ఎన్నికల్లో తమిళనాడులో ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) పార్టీ తరఫున ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు.ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా.. ఆమె మాజీ ముఖ్యమంత్రులైన ఎంకే స్టాలిన్, మమతా బెనర్జీలతోపాటు.. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులతో కలిసి పనిచేశారు. తాను రాజకీయ వ్యూహకర్తగా తన పని తనకు పరిపాలన, పాలన, అధికార యంత్రాంగం పనితీరుపై లోతైన అవగాహన కల్పించిందని కీర్తన వెల్లడించారు. తమిళం, ఇంగ్లీష్, హిందీ, తెలుగుతో సహా మొత్తం 5 భాషలను కీర్తన అనర్గళంగా మాట్లాడగలరు. దీంతో ఆమె బహుభాషా కోవిధురాలిగా కూడా నిలిచారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం ద్వారా.. వివిధ రాష్ట్రాల్లో పనిచేయడానికి, అక్కడి ప్రజలతో మరింత ప్రత్యక్షంగా మమేకం కావడానికి సహాయపడిందని పేర్కొన్నారుతనకు ఇలా చాలా భాషలు రావడం వల్ల వివిధ రాష్ట్రాల్లో పనిచేయడానికి ఎన్నో అవకాశాలు వచ్చాయని కీర్తన తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సందేశాన్ని దేశం మొత్తంలో ఎక్కువ మంది అర్థం చేసుకుని.. ఆయనకు మద్దతు తెలపాలనే ఉద్దేశ్యంతోనతాను హిందీ మాట్లాడటాన్ని ఎంచుకున్నానని ఆమె తెలిపారు.

# సమ్మర్ క్యాంప్‌లతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## మోడల్ స్కూల్ వంచనగిరిలో ప్రత్యేక శిక్షణా శిబిరం ప్రారంభించిన ఎమ్మార్వో రియాజ్ ఉద్దీన్





**గీసుగొండ, మే 11 అక్షర సవాల్:** విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తుకు మరింత సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలు మండలంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక వారోత్సవాల్లో భాగంగా 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులకు నాన్ అకాడమిక్ అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మండలంలోని మోడల్ స్కూల్ వంచనగిరిలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని ఎమ్మార్వో రియాజ్ ఉద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు జీవిత నైపుణ్యాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. సమ్మర్ క్యాంప్‌ల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించి నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ ఎడ్యుకేషన్, కోడింగ్, డాన్సింగ్, పెయింటింగ్, స్పోర్ట్స్, యోగా, ఆర్ట్స్, లైఫ్ స్కిల్స్ వంటి విభిన్న అంశాల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో టామ్‌టామ్ వేయించి ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో పురాతన శివాలయం కూల్చివేతపై రాజకీయ ఉద్రిక్తత..

## మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు-సమగ్ర విచారణకు డిమాండ్





**నర్సంపేట, మే 11 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపూర్‌మండలం అశోక్ నగర్‌లో పురాతన కాకతీయుల కాలానికి చెందిన శివాలయం కూల్చివేత ఘటన రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పేరుతో సుమారు 800 ఏళ్ల చరిత్ర కలిగిన శివాలయాన్ని కూల్చివేశారని ఆయన ఆరోపించారు.ఘటన స్థలాన్ని సందర్శించిన హరీశ్ రావు,స్థానికులతో కలిసి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్ధరాత్రి సమయంలో గర్భగుడి వద్ద భారీ తవ్వకాలు జరపడం అనుమానాస్పదమని,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగి ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం చర్యలపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన,పురావస్తు శాఖ అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని,బాధ్యులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు.శివాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడంతో పాటు, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల టెండర్లలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ,ఎక్సెస్ టెండర్ల ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని పేర్కొన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో పలువురు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు,ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,వినయ్ భాస్కర్,శంకర్ నాయక్,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**వరంగల్,మే 11 అక్షర సవాల్ :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రానున్న 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ తుర్పు నియోజకవర్గం మ్యాపింగ్ శాతాన్ని రాబోయే 15 రోజుల్లో పెంచుతామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై. వి. గణేష్, వరంగల్ ఆర్డీవో సుమ, ఖిలా వరంగల్ తాసిల్దార్ శ్రీకాంత్, వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రంజిత్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**నారక్కపేట విద్యార్థిని మనస్వినికి ప్రత్యేక గౌరవం..**
**కలెక్టర్ చేతుల మీదుగా మెడల్, శాలువా ప్రదానం**



**నల్లబెల్లి మండలం, మే 11 అక్షర సవాల్:** పదవ తరగతిలో 550కి పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల సన్మాన కార్యక్రమం వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో కన్నులపండువగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఛైర్పర్సన్ వెంకట్రాంరెడ్డి, డీఈఓ రంగయ్య నాయుడు పాల్గొనగా, కలెక్టర్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో 550కి పైగా మార్కులు సాధించిన 103 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఇందులో నల్లబెల్లి మండలం నారక్కపేట హైస్కూల్‌కు చెందిన కందకట్ల మనస్విని 559 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం దక్కించుకోవడంతో కలెక్టర్ ప్రత్యేకంగా శాలువా, మెడల్, ప్రత్యేక బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన "స్ఫూర్తి" కార్యక్రమం, విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ, ప్రత్యేక తరగతులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల కృషి వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అమలు చేసిన "స్ఫూర్తి" కార్యక్రమమే విజయానికి ప్రధాన కారణమని టీ ఎస్ జి హెచ్ ఎం ఏ వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు పేర్కొంటూ కలెక్టర్, డీఈఓకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారతకు మరో అడుగు

**నారాక్కపేటలో ఘనంగా ఐకేపీ కేంద్రం ప్రారంభం**

**నల్లబెల్లి, మే 11 అక్షర సవాల్:** నల్లబెల్లి మండలం నారాక్కపేట గ్రామంలో ఐకేపీ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ చరణ్ సింగ్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఐకేపీ కేంద్రాలు కీలకంగా మారాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ రమేష్, కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాజీ మండల అధ్యక్షులు రఘుపతి రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు ఎరుకల రవీందర్, బత్తిని మల్లయ్య, గ్రామ సర్పంచ్ దండెం సంపత్, ఏపీఎం సుధాకర్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కుంచాల రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపతి సుమన్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి హాజరయ్యారు. వార్డు సభ్యులు దార అనిత, భూంపల్లి శ్రీనివాస్, మేరు శివ, అడుప చంద్రకళ రాజు, మాజీ ఉప సర్పంచ్ వడ్లూరి రమేష్, కోడూరు రాయసాబ్ రవీందర్, అడప్ప రాజు, దండెం రాజేష్, దండెం మామిడి కృష్ణ, సిద్ధ స్వామి, వైనాల సురేష్, వరికల శ్రీను, కోడూరు రాజశేఖర్, కావట్టి గణేష్, సీఏ రమేష్ తదితరులు పాల్గొనగా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



# బండి సంజయ్ కుమారుడిపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కక్షపూరితంగా వ్యవహరించడం లేదు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్:**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి గా మీరే స్వయంగా మీ కుమారుడి పై వచ్చిన ఆరోపణలను విచారణ చేయాలని కోరాల్సింది మీ మీద కుట్ర చేస్తున్నారని , సానుభూతి పొందే ప్రయత్నం ఆపాలి.అమ్మాయి మిమ్మల్ని కలిసిన మాట వాస్తవమా కాదా, అమ్మాయితో బాబు తిరిగిన మాట వాస్తవమా కాదా వాటిని నిరూపించుకునే ప్రయత్నం చేయాలి.ముందు మీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి పొరపాటు జరిగినా మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి చట్టం తన పని తాను చేసుకునే విధంగా ఉండాలని కోరుకుంటున్నా ఎవరి పట్ల తెలంగాణ ప్రభుత్వానికి వివక్ష లేదు,తెలంగాణ బిడ్డలను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉంది తప్పకుండా తెలంగాణ ఆడబిడ్డలకు విశ్వాసం కలిగిస్తున్న..ఇలాంటి చర్యల్లో బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా



ఉంటుందిమున్నూరు కాపు సంఘ నాయకులు వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఆ అమ్మాయి కూడా మున్నూరు కాపు చెందిన అమ్మాయి అని తెల్సింది. ఇందులో ఎవరు ఎవరిని బ్లేమ్ చేయడానికి వాడడం లేదు ముఖ్యమంత్రి డిజిపితో మాట్లాడి విచారణకు ఆదేశించారుమహిళా డీసీపీ అధికారి తో విచారణ జరుగుతుంది.దోషులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్వయంగా ముఖ్యమంత్రి డీజీపీ ని ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి జరిగి విచారణలో ఎలాంటి మార్పులు ఉండవు అటువంటి సంఘటనలు జరిగి ఉంటే దోషి మీద కఠిన చర్యలు తీసుకోవడం లో వెనకడుగు వేసే ప్రసక్తి లేదు ఈ అంశంలో బీసీ ల అంశం తెరమీదకు తేవడం సరికాదు.అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచారణకు అడ్డుకుంటే ప్రజాస్వామ్యం గౌరవించదు ఇలాంటి సంఘటనలు జరిగినపుడు మన వ్యక్తిత్వానికి ఇబ్బంది అయినప్పుడు ఒక అడుగు ముందుకు వేసి మనమే విచారణకు ఆదేశించాలి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసులు పూర్తిస్థాయి విచారణ జరిగి దోషులు కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నా.

# బండి సంజయ్ కొడుకు చుట్టూ రాజకీయం....

**కరీంనగర్, మే 11:**కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ చుట్టూ ప్రస్తుతం ఒక పెను సంచలనం నెలకొంది. హనీ ట్రాప్, బ్లాక్‌మెయిల్, మైనర్ వేధింపుల వంటి తీవ్రమైన ఆరోపణలతో కూడిన ఈ వ్యవహారం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో ఇరు పక్షాల నుంచి పరస్పర విరుద్ధమైన ఫిర్యాదులు అందడం రాజకీయంగానూ, సామాజికంగానూ పెను దుమారం రేపుతోంది.బండి భగీరథ్ కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్వయంగా ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తనను కొంతకాలంగా ఒక కుటుంబం పథకం ప్రకారం హనీ ట్రాప్ చేసి, బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కొంపల్లికి చెందిన ఒక కుటుంబం తన నుంచి రూ.5 కోట్లు డిమాండ్ చేస్తోందని భగీరథ్ ఆరోపించారు.స్నేహితుల ద్వారా పరిచయమైన సదరు యువతితో కలిసి పార్టీలు, ఫంక్షన్లు, చివరకు గుడులకు కూడా వెళ్లానని, అయితే ఇప్పుడు ఆ సాన్నిహిత్యాన్ని అడ్డుపెట్టుకుని వీడియోలు, చాటింగ్ స్క్రీన్ షాట్లతో తనను వేధిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఇప్పటికే సదరు యువతి తండ్రికి రూ.50,000 చెల్లించానని, అయినప్పటికీ వారు ఇంకా పెద్ద మొత్తంలో డబ్బు కావాలని ఒత్తిడి తెస్తున్నారని భగీరథ్ పోలీసులకు వివరించారు.భగీరథ్ ఫిర్యాదు చేసిన కొద్ది సేపటికే సదరు యువతి కుటుంబం కూడా పోలీసులను ఆశ్రయించడం ఈ కేసులో కీలక మలుపు. అయితే, వారు హైదరాబాద్‌లో ఫిర్యాదు చేస్తూ భగీరథ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ యువతి మైనర్ అని, భగీరథ్ ఆమెను వేధించాడని ఆ కుటుంబం పేర్కొంది. ఒకవేళ ఈ ఆరోపణలు నిజమని ప్రాథమిక విచారణలో తేలితే, భగీరథ్‌పై అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద కేసు నమోదయ్యే అవకాశం ఉంది. ఇది బండి సంజయ్ కుటుంబానికి రాజకీయంగా పెద్ద ఇబ్బందిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.ఈ మొత్తం ఉదంతం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందనే ప్రచారం కూడా బలంగా సాగుతోంది. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పర్యటనకు ముందు ఈ వివాదం తెరపైకి రావడం చర్చనీయాంశమైంది. త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరగబోతోందని, ఈ క్రమంలో బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించి, ఆ స్థానాన్ని దక్కించుకోవాలని చూస్తున్న సొంత పార్టీకి చెందిన కొందరు నేతలే ఈ వ్యవహారాన్ని వ్యూహాత్మకంగా బయటకు తెచ్చారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం ఈ కేసుపై రెండు భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. కేంద్ర మంత్రి కుమారుడు నిజంగానే ఒక ప్లాన్ ప్రకారం హనీ ట్రాప్‌కు గురయ్యారా? లేక మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, ఆ తప్పు నుంచి తప్పించుకోవడానికి ముందే ఫిర్యాదు చేశారా? ఈ రెండు వెర్షన్లలో ఏది నిజమనేది పోలీసుల లోతైన విచారణలో మాత్రమే తేలాల్సి ఉంది. ఒకవైపు కేంద్ర మంత్రి కుమారుడి హోదా, మరోవైపు మైనర్ బాలిక రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ కేసుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నిందితులు ఎవరైనా, చట్టం తన పని తాను చేసుకుపోతుందా లేదా రాజకీయ ఒత్తిళ్లు పని చేస్తాయా అనేది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది.

**పొలిటికల్ టర్న్..**

రాజకీయ నేతల పిల్లలు చేసే కొన్ని పనులు.. నేతలకు తలనొప్పిగా మారుతున్నాయి. రాజకీయంగా ఇబ్బందులు తెస్తున్నాయి. తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ విషయంలో కూడా ఆయన కుమారుడు సాయి భగీరథ్ చేసే పనులు ఇబ్బందిగా మారుతున్నాయి. కష్టపడి సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రి వరకు సంజయ్ ఎదిగారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లోని మహేంద్ర కాలేజీలో సహచర విద్యార్థిపై దాడి ఘటన సంచలనంగా మారింది. అప్పుడు సంజయ్ ఎంపీగా ఉన్నారు. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న సంజయ్ తనయుడిపై పోక్సో కేసు నమోదు కావడం ఇప్పుడు మరింత సంచలనంగా మారింది. ఇది క్రమంగా రాజకీయం రంగు పులుముకుంది. సంజయ్ ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు కుట్ర చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ నేతలు.. సంజయ్ తనయుడికి సంబంధించిన పాత ఘటనల ఫొటోలతోపాటు తాజా ఘటనల ఫొటోలు వీడియోలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సంజయ్ తనయుడి కొడుకు అంటూ సంజయ్ ఇమేజ్ డ్యామేజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.సంజయ్ తనయుడిపై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై కేంద్ర మంత్రి తాజాగా స్పందించారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు.'నాకు చట్టంపై గౌరవం, న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. జీవితాంతం భారత రాజ్యాంగానికి కట్టుబడే ఉన్నాను. దశాబ్దాలుగా ప్రజలతోనే ఉన్న నేను మచ్చ లేని జీవితం గడిపానని గర్వంగా చెప్పగలను. నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు నా పిల్లలను, కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగుతున్నారు. ఇది వారిలో గూడుకట్టుకున్న నిరాశ నిస్పృహలకు అద్దం పడుతుంది' అని పేర్కొన్నారు.అట్టడుగు స్థాయి నుంచే నా ప్రజా జీవితాన్ని మొదలుపెట్టాను. కష్టపడి పనిచేసి ప్రజల ఆశీర్వాదంతో నాడు కార్పొరేటర్ గా, నేడు ఎంపీగా ఎన్నికై, కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వెనకబడి వర్గాలకు చెందిన బీసీ వ్యక్తి, నాయకుడిగా కేంద్రమంత్రి స్థాయికి ఎదగడాన్ని కొన్ని శక్తులు జీర్ణించుకోలేక కుట్రలకు తెరతీశాయి' అని వెల్లడించారు.

# మోడీకి మాటిచ్చా...

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీలో కు ప్రధాని మోదీ పలు సూచనలు చేశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిన తర్వాతే తిరిగి విధుల్లో చేరాలని, అప్పటివరకు పూర్తిస్థాయిలో విశ్రాంతి తీసుకోవాలని స్పష్టం చేశారు "ముందు ఆరోగ్యంపై దృష్టి పెట్టండి, పనుల గురించి ఆ తర్వాత ఆలోచించవచ్చు" అని మోదీ చెప్పినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా లెజినోవా సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్గా మారింది. ప్రధాని మోదీ తన భర్తకు ఇచ్చిన సలహాను, తనకు చెప్పిన మాటలను ఆమె తన పోస్టులో పంచుకున్నారు. "ముందు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, పూర్తిగా కోలుకున్నాకే పని మొదలుపెట్టాలని ప్రధాని మోదీ నా భర్తకు చెప్పారు. అలాగే నన్ను చూసి 'మీ భర్తను జాగ్రత్తగా చూసుకోండి' అన్నారు. ఆ పని నేను ఎంతో సంతోషంగా చేస్తున్నాను. నా భర్తను జాగ్రత్తగా చూసుకుంటానని ప్రధాని మోదీకి నేను మాటిచ్చాను" అని అన్నా లెజినోవా తన పోస్టులో పేర్కొన్నారు.ప్రధాని మోదీతో పవన్ కుటుంబ సభ్యులు దిగిన ఫొటోలు, అన్నా లెజినోవా పెట్టిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు ఈ పోస్టుపై స్పందిస్తూ, తమ నేత త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోంది

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు.

**కేంద్రం నిధులు ఇవ్వాలి..**

రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు.

**తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం..**

2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలం..**

బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదన్నారు. జెమిని సర్కస్ లా బీజేపీ ఎన్నికల విధానం ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు.

**ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోంది..**

ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేరళంలో 3 సీట్లు, తమిళనాడులో ఒక సీటు మాత్రమే బీజేపీ గెలుచుకుందని ప్రస్తావించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్ఐఆర్‌ను ప్రయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రాలేదని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏమిటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రెండు సీట్లతో ప్రారంభమైందని..అక్కడికే వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను మోదీ విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఆశించిన మేరకు సహకారం లేదని చెప్పారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని మండిపడ్డారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ ఆహ్వానించకుండా నిర్లక్ష్యం ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ జపం చేయకుండా బీజేపీ బతకదని విమర్శించారు.

**మావోయిస్టుల లొంగుబాటుకు ప్రత్యేక చర్యలు..**

తెలంగాణలో 818 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారని, దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని కాంగ్రెస్ ఎప్పటి నుంచో చెబుతోందని, చివరకు మావోయిస్టులు కూడా అదే మార్గంలోకి వచ్చారని అన్నారు. మావోయిస్టుల లొంగుబాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని చెప్పారు. గణపతి వంటి నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే వైద్య సహాయం, ఆర్థిక సాయం కూడా అందిస్తామని తెలిపారు. దేశం కోసం కాంగ్రెస్ ప్రాణాలు ఇచ్చిందని ఉద్ఘాటించారు. రాజీవ్ గాంధీని చంపిన వాళ్లకు కూడా సోనియా గాంధీ క్షమాభిక్ష పెట్టారని ప్రస్తావించారు.

**ప్రధాని మోదీ వ్యాఖ్యలు దురదృష్టకరం..**

ప్రధాని మోదీ మాట్లాడిన కొన్ని మాటలు దురదృష్టకరమని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ముస్లింలు, క్రిస్టియన్లు, ఇతర మతాలు, కులాలు, మావోయిస్టులు దేశ ప్రజలు కారా.. అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వాళ్లను ఖతం చేయడమే వాళ్ల విధానమని మండిపడ్డారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వాళ్లను ఒప్పించి జనజీవనంలో కలపడం తమ విధానమని ఉద్ఘాటించారు. మనుషులను చంపడం పరిష్కారం కాదని.. ముస్లింలు, మావోయిస్టులు కూడా ఈ దేశ భాగస్వాములేనని అన్నారు. దేశంలో ఐక్యత పెంచేలా ప్రధాని మాట్లాడాలని, విడదీసేలా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని చెప్పారు. ఇది బీజేపీ విపక్ష రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు.

# మోడీ మీటింగ్ కమలంలో జోష్...

- మొదటి పేజీ తరువాయి

తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేననటి స్పష్టం చేశారు.దేశ వ్యతిరేక శక్తులతో బీజేపీ పోరాడుతోందన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు. దేశాన్ని ఉత్తరాది, దక్షిణాదిలుగా విభజించే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఎంతో ముఖ్యమన్నారు. ఇక అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు కేంద్రమంత్రి బండి సంజయ్. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పోరాడాలన్నారు.ఇక తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచిందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఒక కుటుంబం చేతిలో పదేళ్లు తెలంగాణ నలిగిపోయిందన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణలో ప్రధాని మోదీ సభ విజయవంతం కావడంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మోదీ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలంటూ నేతలు కార్యకర్తలకు సూచించారు. బెంగాల్ తరహాలోనే తెలంగాణలోనూ అధికారం సాధించాలని సూచించారు.

# తెలంగాణలో పెరగనున్న భూముల విలువ

- మొదటి పేజీ తరువాయి

కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో ఈ నిబంధనలు వర్తిస్తాయి.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాల కొరత లేకుండా చూడాలని, తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను పెంచాలని, సర్వర్లపై ఒత్తిడి పడకుండా సాంకేతిక జాగ్రత్తలు తీసుకోవాలని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతును ఆదేశించారు. ఒకవేళ నిర్ణీత గడువు తర్వాత కూడా రద్దీ తగ్గకపోతే పనివేళలను మరింత పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా ఇదే విధమైన సమన్వయం ఉండాలని కోరారు.భూముల మార్కెట్ విలువల సవరణ వల్ల ప్రభుత్వం ఈ ఏడాది సుమారు రూ. 19 వేల కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. కొకపేట్, గండిపేట్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రభుత్వ ధర కంటే మార్కెట్ ధరలు చాలా ఎక్కువగా ఉండటంతో ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో రేట్లను సవరిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రజలు ధరల భారానికి భయపడి ముందుగానే రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని ప్రభుత్వం కోరుతోంది.

# హస్తం లక్ష్యం ... ఆ ముగ్గురే...

- మొదటి పేజీ తరువాయి

తనదైన స్టైల్లో రెస్పాండ్ అవుతూ లైమ్‌లైట్‌లో ఉంటున్నారు. ఈ మధ్య కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, అధికారులపై చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు రాజకీయ దుమారానికి దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి నుంచి మొదలు, మంత్రులు, అధికారులపై కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేయడం చర్చనీయాంశమవుతోంది.ఈ క్రమంలోనే కౌశిక్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీకి టార్గెట్ అయిపోయారని బీఆర్ఎస్ నేతలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పలు కేసులు కౌశిక్ పై నమోదుకాగా..తాజాగా కరీంనగర్ దాడి బీజేపీ చేసినా...దానికి కాంగ్రెస్ సహకారం ఉందంటూ మండిపడుతున్నారు బీఆర్ఎస్ నేతలు. ఇవన్నీ కౌశిక్‌ను సైలెంట్ చేసే ప్రయత్నాలే అంటున్నారు గులాబీ లీడర్లు. గత అసెంబ్లీ సెషన్‌లో కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న అంశాన్ని ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేశారంటే ఏ రేంజ్‌లో టార్గెట్ చేశారో అర్థం చేసుకోవచ్చంటున్నారు బీఆర్ఎస్ నేతలు.మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ సర్కార్‌పై పదునైన విమర్శలు, స్కామ్‌లు అంటూ ఆరోపణలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మన్నె క్రిశాంక్‌పై వరుస కేసులు నమోదు అవుతున్నాయి. ఎక్స్ వేదికగా తన వాయిస్‌ను బలంగా వినిపిస్తున్న క్రిశాంక్..ప్రభుత్వంలో ఇంటర్నల్‌గా జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. దీంతో క్రిశాంక్ కూడా అధికార కాంగ్రెస్‌కు కంట్లో నలుసులా మారారని..అందుకే ఆయన్ను టార్గెట్ చేసి మరీ ఒక కేసు అయిపోకముందే మరో కేసులో కోర్టులు, జైళ్ల చుట్టూ తిప్పుతున్నారని మండిపడుతోంది బీఆర్ఎస్. సంబంధం లేని సెక్షన్ల కింద కేసులు పెట్టి జైలుకు పంపించారని అంటున్నారు.తమ పార్టీ తరఫున గట్టిగా మాట్లాడుతున్న నేతలను కాంగ్రెస్ కావాలనే టార్గెట్ చేస్తోందనేది గులాబీ పార్టీ వాదన. ఇలా బీఆర్ఎస్‌లో ట్రిపుల్ కే చుట్టూ కాంగ్రెస్ పార్టీ, పోలీసులు చక్కర్లు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గట్టిగా మాట్లాడే నేతలను ఇప్పటి నుంచే కంట్రోల్ చేయకపోతే..ఎన్నికల నాటికి మరింత చెలరేగి పోతారనేది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోంది. దీనిని బీఆర్ఎస్ ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

- మొదటి పేజీ తరువాయి

వాడాల్సి వస్తే ఒకే వాహనంలో ఎక్కువ మంది వెళ్లాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. దేశం నుండి విదేశీ కరెన్సీ బయటకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ప్రజలు కొన్ని నియంత్రణలు పాటించాలని ప్రధాని కోరారు.అనవసరమైన విదేశీ పర్యటనలు, ఓవర్సీస్ వెకేషన్లను పక్కన పెట్టాలని, వాటికి బదులుగా దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని కోరారు.విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకోవడం మానుకుని, భారత్లోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్యంపై ఒత్తిడిని తగ్గించడానికి కనీసం ఒక ఏడాది పాటు అనవసరమైన బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు.అంతర్జాతీయ విభేదాలు, సరఫరా గొలుసులో అంతరాయాల వల్ల ఏర్పడిన సవాళ్లను భారత్ సమిష్టిగా ఎదుర్కోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం యావత్త దేశాన్ని మళ్లీ లాక్డౌన్ వస్తుందా అనే ఆలోచనలో పడేసింది. అయితే కొందరు నిపుణులు మాత్రం దేశ ఆర్థిక భద్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని చెబుతున్నారు. పశ్చిమ ఆసియా యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు భారీగా పెరిగాయని.. తద్వారా భారత్ తన విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని అందుకే పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించమని కోరినట్టు నిపుణులు చెబుతున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే, మళ్లీ లాక్డౌన్ పరిస్థితులు రాకుండా ఉండాలన్నా, రాబోయే ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితుల నుండి సామాన్యులను, దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి, ప్రజల్లో క్రమశిక్షణ, పొదుపు అనే ముందస్తు జాగ్రత్తలను అలవాటు చేసేందుకుకే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది.

# యూపీ గ్యాంగ్ పనే రాబరీ...

**కరీంనగర్, మే 11:**కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాపులో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఈ కేసు పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. చోరీ జరిగి ఐదు రోజులైనా దొంగలను పట్టుకోలేదు. కానీ కీలక ఆధారాలను మాత్రం సేకరించారు. ఈ చోరీ తర్వాత పోలీసులు, అధికార పార్టీ నేతలు, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇది పోలీసులపై మరింత ఒత్తిడి పెంచుతోంది. ఈ భారీ దోపిడీ ఒక్కసారిగా తెలంగాణ పోలీసుల అవగాహనను మార్చేసింది. కోట్ల విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్లడంతో ఈ సంఘటన వెనుక బిహార్ మూలాలు కలిగిన ఆరుగురు సభ్యుల అంతర్రాష్ట్ర 'గోల్డ్ థీఫ్' గ్యాంగ్ ఉందని పోలీసులు నిర్ధారించారు.ఈ ముఠా ఉత్తరప్రదేశ్‌లో అనేక కిడ్నాపింగ్ కేసుల్లో చిక్కుకుంది. వారు ధనవంతులను లక్ష్యంగా చేసుకుని డబ్బు వసూళ్లు చేసి, బంగారు దోపిడీల వైపు మళ్లారు. బిహార్ నుంచి తెలంగాణకు వలస వచ్చిన వీరు ధర్మపురి, పెద్దపల్లి ప్రాంతాల్లో లాడ్జీలు బుక్ చేసుకుని వారం రోజులు రెక్కీ నిర్వహించారు. గ్యాంగ్ లీడర్ గతంలో జైలు శిక్ష అనుభవించాడని సమాచారం. వారి నెట్‌వర్క్ దక్షిణ భారతదేశంలో విస్తరిస్తోంది.దోపిడీ తర్వాత స్థానిక సినిమా ఫక్కీల్లో తమ ఆధారాలు వదిలి వెళ్లారు. ఇది పోలీసుల దృష్టిని స్థానికుల వైపు తిప్పడానికి వ్యూహాత్మక చర్య. ఫోరెన్సిక్ టీమ్ ఈ ఆధారాల నుంచి డీఎన్ఏ, మొబైల్ ట్రాకింగ్ ద్వారా గ్యాంగ్‌ను గుర్తించింది. ఈ టెక్నిక్ వారి సంక్లిష్ట 'రెడ్ హెర్రింగ్' వ్యూహం భాగం.కరీంనగర్ పోలీసులు, బిహార్, ఉత్తరప్రదేశ్ పోలీసులతో కోఆర్డినేట్ అవుతున్నారు. రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు. డ్రోన్‌లు, ఏఐ టూల్స్‌తో గాలింపు ముమ్మరం చేశారు. ఇప్పటికే రెండు వాహనాలు సీజ్ చేశారు. పోలీసు అధికారి ప్రకారం, 48 గంటల్లోపు అరెస్టులు జరుగుతాయి.గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి గ్యాంగ్ దోపిడీ చేసింది. దక్షిణ భారతదేశంలో బిహార్ ముఠాలు 30 శాతం పెరిగాయి.

## ఇంటర్ అడ్మిషన్లపై గందరగోళానికి తెర.. యథాతథంగా ప్రవేశాలు!



**హైదరాబాద్, మే 11:**తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం తెరదించింది. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను యథావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటర్ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం, అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు.పాఠశాల విద్య తర్వాత డ్రాపవుట్లను తగ్గించేందుకు, సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులను పాఠశాలల్లోనే నిర్వహించాలని విద్యా కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఇంటర్ను పాఠశాల విద్యలో విలీనం చేయాలని ప్రభుత్వం భావించింది. దీంతో ఇటీవల విడుదల చేసిన ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్ను బోర్డు రద్దు చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విలీన ప్రక్రియకు సమయం పడుతుందని, అనేక సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. చివరి నిమిషంలో సమస్యల గురించి చెప్పడంపై అధికారుల తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే అడ్మిషన్లకు అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు.విలీన ప్రక్రియపై విస్తృతంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఎడ్యుకేషన్ పాలసీ కమిటీని సీఎం ఆదేశించారు. ఆ నివేదికపై శాసనసభలో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించింది. ఈ నిర్ణయం పట్ల ఇంటర్ విద్యా జేఏసీ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం హర్షం వ్యక్తం చేశాయి.

## మోదీ బంగారాన్ని ఎందుకు కొనొద్దంటున్నారు?



**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాటి హైదరాబాద్ పర్యటన సాంతం ఆసక్తికరంగానే సాగింది. తెలంగాణ పర్యటనకు వచ్చిన మోదీ హైదరాబాద్ లో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇక బీజేపీ తెలంగాణ శాఖ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన మోదీ బంగారం కొనొద్దంటూ దేశ ప్రజలకు పిలుపునిచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. మోదీ నోట నుంచి బంగారం కొనొద్దన్న మాట విన్నంతనే..ఆ వ్యాఖ్యలు తెగ వైరల్ అయిపోయాయి.ఎందుకంటే దేశ ప్రజలు ఏం చేస్తే బాగుంటుందో చెప్పే బాధ్యత ప్రధానిగా మోదీకి ఉన్నా..మరీ బంగారం కొనొద్దంటూ జనానికి చెప్పడం ఒకింత వింతగానే ఉందన్న మాట అయితే బలంగానే వినిపిస్తోంది. అయినా పొదుపులో అన్నింటికంటే మెరుగైన మార్గం బంగారం కొనుగోలు. మరి అలాంటి బంగారాన్ని కొనొద్దంటూ మోదీ ఎందుకు చెప్పారు? దానికీ ఓ రీజనుంది. ఆ రీజనేమిటో మోదీనే వెల్లడించారు.బంగారం రేట్లు ఇటీవలి కాలంలో ఓ రేంజిలో మారిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో బంగారం రేట్లు పెరిగాయి.

## బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్..

**డీజీపీకి తక్షణ విచారణ ఆదేశం**



**హైదరాబాద్, మే 11:**పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై నమోదైన కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితీవ్రంగా స్పందించారు. కేసు దర్యాప్తును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర డీజీపీ సివి అనంద్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మే 8న ఫిర్యాదు అందినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి డీజీపీని ప్రశ్నించినట్లు సమాచారం. కేసు పురోగతిపై పూర్తి వివరాలను డీజీపీ సీఎంకు నివేదించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన కారణంగా పోలీసు సిబ్బంది మొత్తం భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని డీజీపీ వివరించారు. దీంతో కేసు విచారణలో కొంత ఆలస్యం జరిగిందని ఆయన తెలిపారు.అయితే ఈ వివరణతో సంతృప్తి చెందని సీఎం, కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలను (సిట్ తరహాలో) ఏర్పాటు చేయాలని సీఎం డీజీపీకి సూచించారు. విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.బండి భగీరథ్ కేసుపై సీఎం నేరుగా జోక్యం చేసుకోవడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## తెలంగాణకు హెచ్చరిక.. 47 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు

**తెలంగాణలో మంగళవారం నుంచి మళ్లీ పెరగనున్న ఉష్ణోగ్రతలు**

**తూర్పు తెలంగాణలో 47 డిగ్రీలకు చేరే అవకాశం**

**రాబోయే పది రోజుల పాటు పలు జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు**

**మహబూబాబాద్ జిల్లాలో వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులు**



రాష్ట్రంలో రెండు రోజులుగా కాస్త చల్లబడిన వాతావరణం మళ్లీ వేడెక్కనుంది. మంగళవారం నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని, ముఖ్యంగా ఈ నెల 18 నుంచి 22 మధ్య కాలంలో ఎండలు గరిష్ఠ స్థాయికి చేరతాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రత ఏకంగా 47 డిగ్రీల మార్కును తాకే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో 46 డిగ్రీలకు చేరువగా, హైదరాబాద్ నగరంలో సైతం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. రాబోయే రోజుల్లో పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత పెరగనుందని, ఈ ప్రభావం కనీసం పది రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురవచ్చని పేర్కొంది. ఆదివారం నిజామాబాద్ జిల్లా సాలూరలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇదిలా ఉండగా, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వాన అన్నదాతలను తీవ్రంగా నష్టపరిచింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న రాశులు తడిసిముద్దయ్యాయి. తడిసిన పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు సెమిస్టర్ విధానం..

**హైదరాబాద్, మే 11:**తెలంగాణ విద్యా విధానం కమిటీ రాష్ట్రంలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తోంది. వార్షిక పరీక్షల వల్ల విద్యార్థులపై పడే ఒత్తిడిని తగ్గించి, విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే చదువుపై శ్రద్ధ చూపేలా ఈ మార్పు చేయనున్నారు. థియరీ కంటే ప్రాక్టికల్స్‌కు, అనుభవపూర్వక అభ్యసనానికి ప్రాధాన్యతనిస్తూ, పాఠశాల విద్యలో ఇంటర్‌ను విలీనం చేసే అంశాన్ని కూడా కమిటీ పరిశీలిస్తోంది.తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులకు సర్కార్ సిద్ధమవుతోంది. ప్రస్తుతమున్న వార్షిక విద్యా విధానం స్థానంలో.. ఉన్నత విద్య (యూజీ/పీజీ) తరహాలోనే పాఠశాల స్థాయిలోనూ సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా తెలంగాణ విద్యా విధానం కమిటీ సభ్యులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి నుంచి ప్రారంభించి పదో తరగతి, ఇంటర్మీడియట్ వరకు ఈ నూతన విధానాన్ని అమలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీనివల్ల విద్యార్థులు ఏడాది పొడవునా సిలబస్ మొత్తాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. సిలబస్‌ను రెండు భాగాలుగా విభజించి పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక విధానంలో విద్యార్థులు పరీక్షలకు కొద్ది నెలల ముందు



మాత్రమే పుస్తకాలు పట్టే ధోరణి కనిపిస్తోంది. అలాగే, మార్చి, ఏప్రిల్ నెలల్లో భారీ సిలబస్‌ను పునశ్చరణ చేయడం విద్యార్థులకు సవాలుగా మారుతోంది. సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే చదువుపై దృష్టి సారిస్తారు. మొదటి సెమిస్టర్‌లో సాధించిన ఫలితాలను బట్టి ఉపాధ్యాయులు విద్యార్థుల బలహీనతలను గుర్తించి రెండో సెమిస్టర్ నాటికి వారిని మెరుగుపరిచే అవకాశం ఉంటుంది. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు కూడా ఈ విధానానికి సానుకూలత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఒకవేళ స్కూల్ స్థాయిలో సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే తొలుత ఇంటర్మీడియట్‌కైనా ఈ విధానాన్ని వర్తింపజేయాలని కమిటీ భావిస్తోంది.ఈ మార్పులతో పాటు, బట్టీ పద్ధతికి స్వస్తి పలికి అనుభవపూర్వక అభ్యసన విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేయనుంది. కేవలం థియరీ పాఠాలకే పరిమితం కాకుండా విద్యార్థులు తాము చదువుతున్న విషయాలను ప్రయోగాత్మకంగా అర్థం చేసుకునేలా ల్యాబ్‌లను ఆధునీకరించనున్నారు. ప్రతి విషయాన్ని జ్ఞాపకశక్తితో కాకుండా, అనుభవపూర్వకంగా నేర్చుకోవడం వల్ల అది వారి మెదడులో శాశ్వతంగా నిలిచిపోతుందని కమిటీ బలంగా నమ్ముతోంది. ఇందులో భాగంగానే పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్‌ను విలీనం చేసే ప్రక్రియను కూడా ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు.ల్యాబ్‌ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనపై కూడా కమిటీ ప్రత్యేక నివేదికను రూపొందిస్తోంది. విద్యా వ్యవస్థలో నాణ్యతను పెంచడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేయడమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రతిపాదనలు గనుక పట్టాలెక్కితే.. తెలంగాణ విద్యా వ్యవస్థ దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నమూనాగా మారనుంది. టీచర్లు కూడా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను పూర్తి చేసేందుకు ఈ సెమిస్టర్ విధానం ఎంతో సహకరిస్తుందని కమిటీ సభ్యులు వెల్లడించారు.

# ప్రోటోకాల్ పక్కన పెట్టి ఫ్రెండ్ షిప్...

## భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై సంకేతాలు

**హైదరాబాద్, మే11:**హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన రాజకీయంగా విస్తృత చర్చకు దారి తీసింది. సాధారణంగా ప్రధాని ఏ రాష్ట్రానికి వెళ్లినా అధికారిక కార్యక్రమాలకే పరిమితం కావడం ఆనవాయితీ. కానీ ఈసారి తెలంగాణ పర్యటనలో భాగంగా జూబ్లీహిల్స్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసాలకు మోదీ వెళ్లడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా అధికారిక ప్రోటోకాల్‌కు అతీతంగా మిత్రపక్ష నేతల ఇళ్లకు వెళ్లడం, వ్యక్తిగతంగా పలకరించడం, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీయడం వంటి పరిణామాలు ఎన్డీయే రాజకీయాల్లో కొత్త చర్చకు కారణమయ్యాయి.తెలంగాణలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని సమయం చేసుకుని మరీ నేరుగా పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు. ఇటీవల సైనస్ శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొంతసేపు కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడినట్లు సమాచారం. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లి భేటీ కావడం రాజకీయంగా మరింత ఆసక్తి రేకెత్తించింది. ఒకే పర్యటనలో ఏపీకి చెందిన ఇద్దరు కీలక నేతల నివాసాలకు ప్రధాని వెళ్లడం అరుదైన పరిణామంగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఎన్డీయే కూటమిలో ప్రస్తుతం టీడీపీ, జనసేన కీలక భాగస్వాములుగా ఉన్నాయి. ముఖ్యంగా 2024 ఎన్నికల తర్వాత కేంద్ర రాజకీయాల్లో చంద్రబాబు పాత్ర మరింత ప్రాధాన్యం పొందింది. సంఖ్యాపరంగా మాత్రమే కాదు, పరిపాలనా అనుభవం, పెట్టుబడుల ఆహ్వానం, దక్షిణాదిలో రాజకీయ ప్రభావం వంటి అంశాల్లో టీడీపీని బీజేపీ కీలక మిత్రపక్షంగా చూస్తోంది. అదే సమయంలో



పవన్ కళ్యాణ్ యువతలో ప్రభావం ఉన్న నాయకుడిగా, జనసేన ద్వారా ఎన్డీయేకు సామాజికంగా విస్తరణ కల్పించే నేతగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో మోదీ వ్యక్తిగతంగా ఇద్దరి నివాసాలకు వెళ్లడం ద్వారా మిత్రధర్మానికి గౌరవం ఇచ్చినట్టుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కూటమి రాజకీయాల్లో పరస్పర నమ్మకం, వ్యక్తిగత అనుబంధం కూడా ముఖ్యమనే సంకేతాన్ని ఈ భేటీలు ఇచ్చాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గతంలో బీజేపీ -- టీడీపీ మధ్య విభేదాలు చోటుచేసుకున్నప్పటికీ, ఇప్పుడు అదే నాయకత్వంతో సమన్వయం బలపడుతున్న దృశ్యం దేశానికి కనిపించేలా చేయడంలో ఈ భేటీలు కీలకంగా మారాయని విశ్లేషణలు వస్తున్నాయి.మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ వ్యూహంలో కూడా ఈ భేటీలకు ప్రాధాన్యత కనిపిస్తోంది. తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువగా ఉండటంతో, బలమైన మిత్రపక్షాలతో కలిసి ముందుకు వెళ్లాలనే ఆలోచన బీజేపీలో స్పష్టంగా కనిపిస్తోంది. ఆ కోణంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను రాజకీయంగా ప్రాధాన్యంతో చూడడం ద్వారా దక్షిణాదిలో ఎన్డీయే బలం పెంచాలనే సంకేతాన్ని ప్రధాని పర్యటన ఇచ్చిందని భావిస్తున్నారు.హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ భేటీలు మరో ఆసక్తికర చర్చకు కూడా దారి తీశాయి. రాష్ట్ర విభజన తర్వాత కూడా హైదరాబాద్ తెలుగు రాష్ట్రాల రాజకీయ, వ్యాపార, మీడియా కేంద్రంగా కొనసాగుతోంది. అలాంటి నగరంలో ప్రధాని ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం నివాసాలకు వెళ్లడం తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణ పర్యటనలో ఉండగానే ఏపీ రాజకీయ నాయకులతో ప్రత్యేక సమయం గడపడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.ఇటీవల అమరావతి, పోలవరం, పెట్టుబడులు, కేంద్ర సహకారం వంటి అంశాల్లో కేంద్రం నుంచి ఏపీకి అనుకూల సంకేతాలు వరుసగా వస్తున్నాయి. అలాంటి సమయంలో ప్రధాని ఈ భేటీలు చేయడం ద్వారా కేంద్ర -- ఏపీ సమన్వయం బలంగా ఉందన్న అభిప్రాయం మరింత బలపడుతోంది. ముఖ్యంగా ఎన్డీయేలో ఏపీ భాగస్వామ్యానికి ఉన్న ప్రాధాన్యతను బహిరంగంగా చాటే చర్యగా ఈ పర్యటనను రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశం లేదా ఆరోగ్య పరామర్శ మాత్రమే కాదు. దక్షిణాదిలో ఎన్డీయే వ్యూహం, మిత్రపక్షాలకు ఇస్తున్న ప్రాధాన్యత, కేంద్ర--ఏపీ రాజకీయ సమన్వయం, భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై సంకేతాలు ఇచ్చిన పరిణామంగా ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన నిలిచింది.

## పాలమూరులో పారిశ్రామిక విప్లవం

**మహబూబ్ నగర్, మే 11,:**హైదరాబాద్-పనాజీ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గుడెబల్లూర్ వరకు 80 కి.మీ. మేర ఎన్‌హెచ్-167 విస్తరణ పనులకు ప్రధాని మోదీ ఆదివారం శంకుస్థాపన చేయనున్నారు. రూ.3,180 కోట్ల అంచనా వ్యయంతో పీఎం గతిశక్తి పథకం కింద చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా మూడు ఎకనమిక్, ఏడు లాజిస్టిక్ నోడ్స్ అందుబాటులోకి రానున్నాయి. ఈ రహదారి విస్తరణతో హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అనుసంధానం ఏర్పడి, పాలమూరు ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారనుంది.తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పారిశ్రామికంగా మరో ఉన్నత స్థాయికి చేర్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో బృహత్తర అడుగు వేసింది. హైదరాబాద్-పనాజీ ఎకనమిక్ కారిడార్‌లో అత్యంత కీలకమైన ఎన్‌హెచ్-167 జాతీయ రహదారి విస్తరణ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ నేడు హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం గతిశక్తి పథకంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు కేవలం రహదారి విస్తరణ మాత్రమే కాకుండా సమగ్ర ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దులోని గుడెబల్లూర్ వరకు ఉన్న 80 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు.ఈ ప్రాజెక్టు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఫార్మాసిటీలు, మెడికల్ క్లస్టర్లను హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో అనుసంధానం చేస్తుంది. ఈ రహదారి వెంట మూడు ఎకనమిక్ నోడ్స్, ఏడు లాజిస్టిక్స్ నోడ్స్, తొమ్మిది సామాజిక నోడ్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే జడ్చర్ల వరకు ఉన్న నాలుగు వరుసల రహదారిని భవిష్యత్తులో ఆరు వరుసలకు పెంచే ఆలోచన ఉండగా.. వెనుకబడిన మహబూబ్‌నగర్-గుడెబల్లూర్ మార్గాన్ని ఇప్పుడు నాలుగు వరుసలుగా మార్చడం వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక పెట్టుబడులు వెల్లువెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా షాద్‌నగర్, కొత్తూరు, జడ్చర్ల పారిశ్రామికవాడలకు ఈ కొత్త రహదారి అదనపు బలాన్ని ఇస్తుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.మౌలిక సదుపాయాల పరంగా ఈ ప్రాజెక్టును అత్యున్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. ఈ 80 కి.మీ. విస్తరణలో 5 పెద్ద వంతెనలు, 36 చిన్న వంతెనలు, 260 కల్వర్టులను నిర్మించనున్నారు. ప్రయాణికుల భద్రత, సులభతర రాకపోకల కోసం 11 హై-లెవల్ వెహికల్ అండర్‌పాస్‌లు, 22 లో-లెవల్ వీయూపీలు, ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ దక్కించుకోగా.. రూ.3,180 కోట్ల అంచనా వ్యయంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పద్ధతిలో నిర్మాణాన్ని చేపట్టనున్నారు.ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, గుత్తేదారు సంస్థ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం.. పనులను ప్రారంభించిన రెండేళ్లలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారి పూర్తయితే.. మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మక్తల్, మాగనూరు మీదుగా కర్ణాటకకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే కీలక వారధిగా నిలవనుంది.

## ఇంకా దొరకని కల్పన ఆచూకీ

**హైదరాబాద్:**విశ్రాంత ఐపీస్ వినయ్ రంజన్ రే భార్య హత్య కేసులో మూడు రోజులు గడుస్తున్నా నిందితుల ఆచూకీ లభించలేదు. పూణేలో ఉన్న పనిమనిషి కల్పన తల్లిదండ్రులను అదుపులోకి తీసుకొని వారి ద్వారా ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. బెంగుళూరులో ఉంటున్న కల్పన భర్తకు కూడా ఈ దోపిడీ గురించి సమాచారం ఉన్నట్లు గుర్తించి అతని కోసం గాలిస్తున్నారు. నిందితురాలు గతంలో పనిచేసిన మధ్యప్రదేశ్, లఖ్నవూ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ నగరంలో పని చేసిన పలు ప్రాంతాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంజన్ రే భార్య తనూజ ఎక్కడ పడుకుంటుందని, నగలు, నగదు ఎక్కడ పెడుతుందని పక్కా సమాచారంతో కల్పన దోపిడీకి ప్లాన్ చేసిందని దర్యాప్తులో పోలీసులు గుర్తించారు.

## బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం

**హైదరాబాద్:**బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్పై కేసు నమోదు చేసిన పోలీసులు ఇంకా ఎందుకు అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రశ్నించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాష్ట్ర హోంశాఖను దగ్గర పెట్టుకున్న రేవంత్ రెడ్డితో కుమ్మక్కై కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. మైనర్ బాలికకు న్యాయం చేయకుండా, బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయమా? జరిగిన ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలి. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని సీరియస్గా తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి. బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుంది.



# బాదం పప్పులు.. ఇలా తిన్నారంటే బంపర్ బెనిఫిట్స్?

మనం సాధారణంగా బాదం పప్పులను నానబెట్టి తింటాము. బాదం పప్పులు మేధస్సును పెంచుతాయని మనందరికీ తెలుసు. అయితే, వీటిని తినే పద్ధతిలో చిన్న మార్పు చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే మీరు ఎప్పుడైనా ఉడకబెట్టిన లేదా బ్లాంచ్ చేసిన బాదం పప్పులు తిన్నారా..? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తయారు చేసే విధానం గురించి ఇక్కడ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. బాదంను పొట్టు తీసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బ్లాంచ్డ్ బాదం అంటే ఏమిటి?: బాదం పప్పులను కొద్దిసేపు వేడి నీటిలో ఉడకబెట్టి, వాటి పొట్టును తొలగించడాన్నే బ్లాంచింగ్ అంటారు. ఈ పద్ధతి వల్ల బాదం పప్పులు మెత్తగా మారి, తినడానికి రుచిగా ఉంటాయి. బాదం పప్పులను ఉడకబెట్టడం వల్ల వాటిపై ఉండే పొట్టు సులభంగా విడిపోతుంది. ఈ పొట్టులో ఉండే టానిన్ అనే పదార్థం శరీరానికి పోషకాలు అందకుండా అడ్డుకుంటుంది. కాబట్టి బ్లాంచ్ చేసిన బాదం తినడం వల్ల శరీరానికి పూర్తిస్థాయిలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. మెరుగైన జీర్ణక్రియ: బాదం పొట్టులో ఉండే టానిన్లు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. ఉడకబెట్టిన బాదం పొట్టు లేకుండా ఉండటం వల్ల కడుపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా జీర్ణమవుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది ఉత్తమమైన పద్ధతి. ఉడకబెట్టిన బాదం పప్పులు జీర్ణం కావడానికి చాలా సులభంగా ఉంటాయి, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషకాల శోషణ: పొట్టు తీసిన బాదం తినడం వల్ల అందులోని విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఉడకబెట్టిన బాదంలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పెరుగుతాయని, ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వంటల్లో వినియోగం: బ్లాంచ్ చేసిన బాదంను మిక్సీ పట్టి బాదం పాలు లేదా స్వీట్లలో వాడటం వల్ల వంటకానికి మంచి రంగు, క్రీమీ టెక్స్చర్ వస్తుంది. నానబెట్టిన బాదం కంటే ఉడకబెట్టిన బాదం తింటే బాదంలోని అసలైన శక్తి శరీరానికి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా లేదా మెదడు చురుగ్గా ఉండాలన్నా, ఈ పద్ధతిని ప్రయత్నించి చూడండి. తయారు చేసే విధానం: ఒక పాత్రలో నీటిని బాగా మరిగించండి. అందులో బాదం పప్పులను వేసి సరిగ్గా 60 నుండి 90 సెకన్ల పాటు ఉంచండి. వెంటనే వాటిని వడకట్టి, ఐస్ వాటర్ లేదా చల్లటి నీటిలో వేయండి. ఇప్పుడు మీ వేళ్లతో నొక్కితే పొట్టు సులభంగా వచ్చేస్తుంది.

# అల్జీమర్స్ ముప్పు ఆడవారికే ఎందుకు ఎక్కువ?



వయసు పైబడిన వారిలో కనిపించే అతిపెద్ద ఆరోగ్య సమస్య అల్జీమర్స్ అయితే, ఈ వ్యాధి పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్జీమర్స్ బాధితుల్లో మూడింట రెండు వంతులు మహిళలే ఉండటం గమనార్హం. అసలు దీనికి కారణాలు ఏంటి? సైన్స్ ఏం చెబుతోంది? మహిళల్లో హార్మోన్ల మార్పులు అల్జీమర్స్ ముప్పును పెంచుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పడిపోతాయి. మెదడు కణాలను రక్షించడంలో ఈస్ట్రోజెన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడం వల్ల మెదడులో మార్పులు సంభవించి మతిమరుపుకు దారితీసే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేకమైన జన్యువులు మహిళలపైనే ఎక్కువ ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఒఖూఇ-4 అనే జన్యువు ఉన్న మహిళల్లో, అదే జన్యువు ఉన్న పురుషుల కంటే అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. సాధారణంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువ కాలం జీవిస్తారు. అల్జీమర్స్ అనేది వయసుతో పాటు పెరిగే వ్యాధి. మహిళలు ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధాప్యంలో ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు కూడా సహజంగానే పెరుగుతున్నాయి. మహిళల మెదడులో గ్లూకోజ్ వినియోగం, శక్తి ఉత్పత్తి ప్రక్రియలు పురుషుల కంటే భిన్నంగా ఉంటాయి. మెనోపాజ్ దశలో మెదడుకు అందే శక్తి తగ్గడం వల్ల అమిలాయిడ్ ప్లాక్స్ వంటి వ్యర్థాలు మెదడులో పేరుకుపోయి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. అల్జీమర్స్ నుంచి తప్పించుకోవడానికి లేదా దాని తీవ్రతను తగ్గించడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.దీనికోసం సరైన ఆహారం అవసరమని అంటున్నారు.మెదడు పనితీరును మెరుగుపరిచే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఆకుకూరలు తీసుకోవాలి.శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది.సుడోకు, పజిల్స్ పూర్తి చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మెదడును యాక్టివ్‌గా ఉంచాలి.డాక్టర్ల సలహాతో మెనోపాజ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అల్జీమర్స్ అనేది కేవలం వృద్ధాప్య సమస్య మాత్రమే కాదు, మహిళల విషయంలో ఇది హార్మోన్లు మరియు జన్యువుల కలయిక. అందుకే మహిళలు 40 ఏళ్ల నుంచే తమ మెదడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

# టీ ఇలా తాగుతున్నారా?



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు. టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీహైడ్రేషన్: రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు. చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# దానిమ్మ తొక్కలను చెత్తలో పడేస్తున్నారా?



ఆయుర్వేదం ప్రకారం ప్రకృతిలో దొరికే ప్రతి వస్తువు ఒక ఔషధమే. ఈ క్రమంలో దానిమ్మ పండును పోషకాల గని అని పిలుస్తాం. కానీ పండు కంటే దాని తొక్కలోనే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం దానిమ్మ పండును తిని, దాని తొక్కలను వేస్ట్ అని భావించి చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార నిపుణుల ప్రకారం.. పండు కంటే దానిమ్మ తొక్కలోనే అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇందులో ఉండే ఫినోలిక్ ఆమ్లం, ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెరిసే చర్మం కోసం సహజమైన ఫేస్ ప్యాక్: ముఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు లేదా గుల్లలతో బాధపడేవారికి దానిమ్మ తొక్క ఒక వరప్రసాదం. ఎండిన దానిమ్మ తొక్కల పొడిని కొద్దిగా గులాబీ నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ముఖానికి రాసుకుంటే, చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశించి, చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది రసాయనాలు లేని సహజమైన సౌందర్య సాధనం. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో వేధించే విరేచనాలు లేదా రక్తవిరేచనాల వంటి సమస్యలకు దానిమ్మ తొక్క పొడి అద్భుతంగా పనిచేస్తుంది. గ్లాసు మజ్జిగలో దానిమ్మ తొక్కల పొడిని, కొద్దిగా వేయించిన జీలకర్ర పొడిని కలిపి తాగాలి. ఇది కడుపులోని హానికరమైన బ్యాక్టీరియాను చంపి, పేగుల వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా మారుతుంది. జుట్టు రాలడం - చుండ్రుకు పరిష్కారం: దానిమ్మ తొక్కలు జుట్టు కుదుళ్లను బలపరుస్తాయి. వీటిని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా చుండ్రు సమస్య నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలల సమస్యకు ఆయుర్వేద విరుగుడు: మలబద్ధకం, మొలల సమస్యతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణుల సలహా మేరకు దానిమ్మ పొడిని మజ్జిగతో కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

# బిజినెస్

## గంటల వ్యవధిలో మారిపోయిన బంగారం ధరలు!



మే 2026 ప్రారంభం నుంచి తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు.. మళ్లీ పెరుగుదల దిశగా అడుగులు వేసాయి. ఈ రోజు 24 గంటల వ్యవధిలోనే గోల్డ్ ధరలు మరోమారు ఎగబాకాయికి. దీంతో దేశంలోని ప్రధాన నగరాలలో పసిడి ధరలలో మార్పులు జరిగాయి. ఈ కథనంలో లేటెస్ట్ గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో వివరంగా తెలుసుకుందాం.

శుక్రవారం ఉదయం హైదరాబాద్, విజయవాడలలో 1,39,750 రూపాయల వద్ద ఉన్న 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు.. సాయంత్రానికి 1,40,250 వద్దకు చేరాయి. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 1,52,460 నుంచి 1,53,000 రూపాయల వద్దకు చేరింది. దీన్నిబట్టి చూస్తే 24 గంటలు గడవకముందే పసిడి ధరల్లో ఎంత మార్పు జరిగిందో స్పష్టంగా తెలుస్తోంది. ఢిల్లీలో కూడా బంగారం ధరల్లో స్వల్ప మార్పులు జరిగాయి. దీంతో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,53,150 వద్దకు, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,400 వద్దకు చేరింది. అయితే చెన్నైలో మాత్రం ధరలు కేవలం తులం మీద 10 రూపాయలు మాత్రమే తగ్గింది. దీంతో ఇక్కడ బంగారం ధరల్లో చెప్పుకోదగ్గ మార్పు కనిపించలేదు.

## హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఆర్ తగ్గింపు




న్యూఢిల్లీ, మే 7: ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. ఎంపిక చేసిన రుణాలపై ఎంసీఎల్ఆర్ (మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్)ను స్వల్పంగా తగ్గించింది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో నెల కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటు 8.10 శాతం నుంచి 8.05 శాతానికి దిగిరానుండగా, మూడు నెలల రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.15 శాతానికి, ఆరు నెలల రుణాలపై వడ్డీరేటును 8.35 శాతం నుంచి 8.30 శాతానికి దించింది. మరోవైపు, ఏడాది, రెండేండ్ల కాలపరిమితితో కూడిన రుణాలపై వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. కానీ, మూడేండ్ల కాలపరిమితితో కూడిన రుణాలపై వడ్డీరేటును 5 బేసిస్ పాయింట్లు సవరించడంతో రుణ రేటు 8.55 శాతం నుంచి 8.60 శాతానికి చేరుకున్నది. ఈ నూతన రేట్లు గురువారం నుంచి అమలులోకి వచ్చాయి. డిపాజిట్లర్లకు బ్యాంక్ గుడ్‌న్యూస్‌ను అందించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డిపాజిట్లపై 2.75 శాతం నుంచి 6.50 శాతం లోపు వడ్డీని ఆఫర్ చేస్తుండగా, సీనియర్ సిటిజన్లకు 3.25 శాతం నుంచి 7 శాతం లోపు ఆఫర్ చేస్తున్నది. వీటితోపాటు మూడేండ్ల నుంచి 4 ఏండ్లు 7 నెలల లోపు టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు సవరించడంతో వడ్డీరేటు 6.40 శాతం నుంచి 6.50 శాతానికి చేరుకున్నది.

# స్కైరూట్ @ 1.1 బిలియన్ డాలర్లు


యునికార్న్‌గా అవతరించిన హైదరాబాదీ టెక్ కంపెనీ



న్యూఢిల్లీ, మే 7: హైదరాబాద్ ఆధారిత స్పేస్ టెక్నాలజీ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ యునికార్న్‌గా అవతరించింది. దేశంలోనే తమది తొలి స్పేస్–టెక్ యునికార్న్ అని గురువారం ఆ కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇటీవల సమీకరించిన దాదాపు 60 మిలియన్ డాలర్లతో తమ సంస్థ విలువ 1.1 బిలియన్ డాలర్లకు చేరిందని పేర్కొన్నాయి.

కంపెనీ వాల్యూ బిలియన్ డాలర్లు దాటితే దానిని యూనికార్న్‌గా పరిగణిస్తారన్న విషయం తెలిసిందే. కాగా, షెర్పలో వెంచర్స్, సింగపూర్ సావరిన్ వెల్త్ ఫండ్ జీఐసీ, గ్రీన్‌కో గ్రూప్ వ్యవస్థాపకులు, అర్కమ్ వెంచర్స్ మరికొన్ని సంస్థల నుంచి ఫండింగ్ పొందినట్టు ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ వివరించింది. కాగా, అంతరిక్షంలోకి వెళ్లడం ఇప్పుడు మన ముందున్న ప్రధాన సవాళ్లలో ఒకటని, స్కైరూట్ ఆ సవాళ్లను అధిగమించేందుకు చక్కని మార్గాలను నిర్మిస్తున్నదని, భవిష్యత్తులో ఈ పరిశ్రమలో అద్భుత విజయాలు ఖాయమన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా షెర్పలో వెంచర్స్ వ్యవస్థాపకుడు రామ్ శ్రీరామ్ ఓ ప్రకటనలో వ్యక్తం చేశారు. ఇక విక్రమ్–1 ప్రయోగానికి సిద్ధమవుతున్న నేపథ్యంలోనే స్కైరూట్ తాజా ఫండింగ్‌కు దిగింది. విక్రమ్–1.. భారత్‌లో ఓ ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన తొలి రాకెట్ కావడం విశేషం. గ్లోబల్ శాటిలైట్ కార్యకలాపాల కోసం అంతరిక్షంలోకి పంపడానికి దీన్ని రూపొందించారు. ఇదిలావుంటే విక్రమ్–1 ప్రయోగానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నామని ఈ సందర్భంగా స్కైరూట్ సీఈవో, ఆ సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన పవన్ కుమార్ చందన ఓ ప్రకటనలో అన్నారు. అలాగే ఈ ప్రయోగాన్ని ఇటు భారత్‌కు, అటు ప్రపంచ అంతరిక్ష రంగానికి కీలక మైలురాయిగా అభివర్ణించారు. అంతేగాక ముున్ముందు తమ కంపెనీలోకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ మదుపర్ల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాగలవన్న విశ్వాసాన్ని సైతం కనబర్చారు.


# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్




అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా.. పదేళ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే.. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా.. బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా.. వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# లఖ్‌నవూ గెలిచింది





ప్లేఆఫ్స్ ఆశలు దాదాపుగా లేనట్లే.. అన్నీ గెలిచినా ముందుకెళ్తుందన్న గ్యారంటీ లేదు.. వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో పరాజయంపాలైంది. అలాంటి జట్టు ఐపీఎల్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడిస్తుందా? గెలుపు సహజంగా ఆర్సీబీదే అని అంతా అనుకున్నారు.. కానీ ఎవరూ ఊహించని విధంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ విజయాన్ని అందుకుంది. మిచెల్ మార్ష్ సెంచరీతో మెరిసిన వేళ విజయం సొంతం చేసుకున్న లఖ్‌నవూ సాంకేతికంగా ఇంకా ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కాస్త ఉపశమనం. వరుస ఓటములతో తల్లడిల్లిన ఆ జట్టు ఎట్టకేలకు విజయాన్నందుకుంది. వర్షం కారణంగా 19 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. మిచెల్ మార్ష్ (111; 56 బంతుల్లో 9x4, 9x6) మెరుపు శతకం బాదడంతో మొదట లఖ్‌నవూ 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. పూరన్ (38; 23 బంతుల్లో 4x4, 1x6), పంత్ (32 నాటౌట్; 10 బంతుల్లో 4x4, 2x6) రాణించారు. డక్‌వర్త్ లూయిస్ విధానంలో లక్ష్యాన్ని 213 పరుగులకు సవరించగా ఛేదనలో ఆర్సీబీ తడబడింది. 6 వికెట్లకు 203 పరుగులే చేయగలిగింది. రజత్ పాటీదార్ (61; 31 బంతుల్లో 3x4, 6x6) టాప్ స్కోరర్. టిమ్ డేవిడ్ (40; 17 బంతుల్లో 4x4, 3x6) రాణించాడు. ప్రిన్స్ యాదవ్ (3/33), షాబాజ్ అహ్మద్ (2/33) ఆర్సీబీని దెబ్బతీశారు.

**బెంగళూరు తడబాటు:**

ఛేదనలో ఆరంభం ఆర్సీబీకి పెద్ద షాక్. 9 పరుగులకే ఓపెనర్లు బెతెల్ (4), కోహ్లి (0) నిష్క్రమించారు. బెతెల్‌ను షమి వెనక్కి పంపగా.. కోహ్లిని ప్రిన్స్ యాదవ్ బౌల్డ్ చేశాడు. ఆ దశలో కెప్టెన్ పాటీదార్, పడిక్కల్ నిలిచారు. పడిక్కల్ చక్కని షాట్లు ఆడాడు. నిలదొక్కుకోవడానికి సమయం తీసుకున్న పాటీదార్.. క్రమంగా చెలరేగిపోయాడు. ధనాధన్ షాట్లతో సిక్స్‌లు బాదేస్తూ జోరుగా పరుగుల వేట సాగించాడు. దిగ్వేశ్ రాఠి, మయాంక్ యాదవ్ ఓవర్లలో రెండేసి సిక్స్‌లు బాదాడు. పాటీదార్ 26 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. 10 ఓవర్లలో 104/2తో ఆర్సీబీ బలమైన స్థితిలో నిలిచింది. అయితే ఆ జట్టు సాఫీగా లక్ష్యం దిశగా సాగుతున్న దశలో 8 పరుగుల వ్యవధిలో మూడు వికెట్లు పడగొట్టి లఖ్‌నవూ బలంగా పోటీలోకి వచ్చింది. పైచేయిలో నిలిచింది. ప్రిన్స్ ఒకే ఓవర్లో పడిక్కల్ (34), జితేశ్ శర్మలను ఔట్ చేసి ఆర్సీబీని గట్టి దెబ్బతీశాడు. జోరుమీదున్న పాటీదార్‌ను షాబాజ్ వెనక్కి పంపాడు. 112/5తో బెంగళూరు చిక్కుల్లో పడింది. ఆ తర్వాత ధనాధన్ ఇన్నింగ్స్ ఆడిన టిమ్ డేవిడ్‌ను 16వ ఓవర్లో షాబాజ్ ఔట్ చేశాడు. గెలవాలంటే ఆఖరి 3 ఓవర్లలో ఆర్సీబీ 47 పరుగులు చేయాల్సిన స్థితి. ఆ దశలో కృనాల్ విధ్వంసక బ్యాటింగ్‌తో లఖ్‌నవూను కలవర పెట్టాడు. కానీ ఆర్సీబీకి ఓటమి తప్పలేదు.

**దంచేసిన మార్ష్:**

లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో మార్ష్ ఆటే హైలైట్. చెలరేగి ఆడిన అతడు ఆ జట్టు బలమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు. లఖ్‌నవూ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగగా.. మార్ష్ ధనాధన్ బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరో ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (17; 24 బంతుల్లో 1x4) పరుగుల కోసం కష్టపడ్డా, షాట్లు ఆడేందుకు ఇబ్బందిపడ్డా.. మార్ష్ మాత్రం విధ్వంసక షాట్లతో విరుచుకుపడ్డాడు. హేజిల్‌వుడ్ ఓవర్లో స్ట్రెయిట్ సిక్స్‌తో మొదలైంది మార్ష్ జోరు. అదే ఓవర్లో అలాంటిదే బౌలర్ తలమీదుగా అతడు మరో సిక్స్ బాదేశాడు. భువనేశ్వర్, కృనాల్ పాండ్యలనూ మార్ష్ వదల్లేదు. విధ్వంసం కొనసాగిస్తూ రసిఖ్ సలామ్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టాడు. హేజిల్‌వుడ్ ఓవర్లో మూడు బంతులను బౌండరీ దాటించాడు. ఈ క్రమంలో మార్ష్ 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించడం విశేషం. మరో వైపు అర్షిన్ సింగిల్స్ కూడా ఎక్కువగా తీయలేకపోయాడు. ఎదుర్కొన్న తొలి 22 బంతుల్లో అతడు 17 పరుగులు మాత్రమే చేశాడు. అయినా మార్ష్ మెరుపుల కారణంగా లఖ్‌నవూ 9 ఓవర్లలో 95/0తో బలమైన స్థితిలో నిలిచింది. ఆ దశలో వర్షం కారణంగా చాలా సమయం వృథా అయింది. తిరిగి ఆట మొదలయ్యాక అర్షిన్ ఔట్ కాగా.. మార్ష్ వీర బాదుడును కొనసాగించాడు. బలమైన షాట్లతో అలరించిన అతడు.. షెపర్డ్ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లతో సెంచరీ (49 బంతుల్లో) పూర్తి చేశాడు. మరోవైపు పూరన్ నిలిచాడు. అయితే లఖ్‌నవూ 14 ఓవర్లలో 145/1తో ఉండగా వర్షం తిరిగి మొదలైంది. మళ్లీ సమయం వృథా అయింది. ఓ ఓవర్‌ను తగ్గించారు. మార్ష్‌ను హేజిల్‌వుడ్ ఔట్ చేసినా.. పంత్ విరుచుకుపడడంతో ఆఖరి మూడు ఓవర్లలో లఖ్‌నవూ 44 పరుగులు రాబట్టింది. హేజిల్‌వుడ్ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్స్ బాదిన పంత్.. ఆఖరి ఓవర్లో, సలామ్ బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6తో మెరుపు ముగింపునిచ్చాడు. పూరన్ చివరి ఓవర్లో వెనుదిరిగాడు. అతడు మార్ష్‌తో రెండో వికెట్‌కు 70, పంత్‌తో మూడో వికెట్‌కు 29 పరుగులు జోడించాడు.

**లఖ్‌నవూ ఇన్నింగ్స్:**

మిచెల్ మార్ష్ (సి) బెతెల్ (బి) హేజిల్‌వుడ్ 111; అర్షిన్ కులకర్ణి (సి) పాటీదార్ (బి) కృనాల్ 17; పూరన్ (సి) కృనాల్ (బి) రసిఖ్ సలామ్ 38; పంత్ నాటౌట్ 32; మార్‌క్రమ్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 10 మొత్తం: (19 ఓవర్లలో 3 వికెట్లకు) 209; వికెట్ల పతనం: 1–95, 2–165, 3–194; బౌలింగ్: భువనేశ్వర్ 4–0–34–0; హేజిల్‌వుడ్ 4–0–49–1; కృనాల్ 4–0–31–1; రసిఖ్ సలామ్ 4–0–53–1; సుయాశ్ శర్మ 2–0–21–0; షెపర్డ్ 1–0–16–0

**బెంగళూరు ఇన్నింగ్స్:**

బెతెల్ (సి) ప్రిన్స్ (బి) షమి 4; కోహ్లి (బి) ప్రిన్స్ 0; పడిక్కల్ (సి) అండ్ (బి) ప్రిన్స్ 34; పాటీదార్ (సి) మార్‌క్రమ్ (బి) షాబాజ్ 61; జితేశ్ (సి) పంత్ (బి) ప్రిన్స్ 1; డేవిడ్ (సి) దిగ్వేశ్ (బి) షాబాజ్ 40; కృనాల్ నాటౌట్ 28; షెపర్డ్ నాటౌట్ 23; ఎక్స్‌ట్రాలు 12, మొత్తం: (19 ఓవర్లలో 6 వికెట్లకు) 203; వికెట్ల పతనం: 1–9, 2–9, 3–104, 4–106, 5–112, 6–158; బౌలింగ్: షమి 4–0–33–1; ప్రిన్స్ యాదవ్ 4–0–33–3; మయాంక్ 4–0–50–0; దిగ్వేశ్ 4–0–50–0; షాబాజ్ 3–0–33–2

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132